తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
సంపుటి : 2 | సంచిక : 278 | ఆదివారం | 02 - 03 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in


# జనాభాకు మించి ఎస్సీ రిజర్వేషన్లను అనుభవించిన మాలలు..

**హైదరాబాద్ , తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**



మాలలు జనాభాకు మించి ఎస్సీ రిజర్వేషన్ ఫలాలను అనుభవించారని ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆరోపించారు. ఎస్సీ రిజర్వేషన్ల సమాన కంపెనీ కోసం తాము వర్గీకరణ ఉద్యమం చేపడితే మాలలు అడ్డుకున్నారని విమర్శించారు. జస్టిస్ షమీ అక్తర్ నివేదిక శాస్త్రీయంగా లేదని గ్రూపుల్లో కులాల చేర్పు సరిగ్గా లేదని, దీనిని సవరించాలన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఎస్సీ కులాల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఎస్సీలలోని నేతకాని, మహార్, ఓలియ దాసరి, మాల దాసరి, మిత్ అయ్యల్‌వార్, డోర్, మంగ్, మాంగ్ గరోడి తదితర కులాలను ప్రత్యేక గ్రూపులో కాకుండా గ్రూపు-3లో చేర్చారని, మాలల ఒత్తిడి వల్లనే ఇది జరిగిందని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణలో అన్ని కులాలకు న్యాయం జరగాలన్నదే తన లక్ష్యమన్నారు. ఎస్సీలలోని అన్ని కులాలకు తహసీల్దార్ ద్వారా కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.




# ఎయిర్‌పోర్టు పనులు పరుగులు

- ఇప్పటికే 696.14 ఎకరాల భూమి సేకరించారు
- మరో 253 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించింది
- మామునూరు ఎయిర్ పోర్టును పునరుద్ధరించడానికి ఆదేశాలు జారీ
- విమానాశ్రయం నిర్మాణానికి 400 రూపాయల కోట్ల నుంచి 450 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని అధికారులు అంచనా

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**

వరంగల్ వాసుల ఎయిర్ పోర్టు కల ఫలించబోతోంది. కేంద్రం అధికారికంగా మామునూరు ఎయిర్ పోర్టును పునరుద్ధరించడానికి ఆదేశాలు జారీ చేసింది. రన్ వే నిర్మాణానికి అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇస్తే చాలు... పనులు ప్రారంభిస్తారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణకు అవసరమైన నిధులను విడుదల చేసింది. ఇప్పటికే పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ సూచనల మేరకు భూసేకరణ ప్రక్రియ ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం కొద్ది రోజుల కిందటే మార్గదర్శకాలు జారీ చేసింది. ఆ మేరకు అధికారులు భూసేకరణ ప్రక్రియ కూడా ప్రారంభఇంచారు. మామూనూరులో ప్రస్తుతం ఎయిర్ స్ట్రిప్ ఉంది. తొలి దశలో చిన్న విమానాల రాకపోకలకు వీలుగా 253 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించింది. అదు కోసం రూ. 205 కోట్ల రూపాయల నిధుల్ని కేటాయించారు. తెలంగాణలో ప్రస్తుతం శంషాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయం ఒక్కటే ఉంది. పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా మరో 6 చోట్ల ప్రాంతీయ విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ సర్కారు కొన్నేళ్ళుగా కసరత్తు చేస్తోంది. ఆ ఆరు ప్రాంతాలను ఏఏఐ అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలపై సుముఖత వ్యక్తం చేస్తూ.. ఇటీవల ప్రాథమిక నివేదిక ఇచ్చింది. ఈ మేరకు తొలి దశలో వరంగల్ లో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని పట్టుదలతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం... ఏఏఐ అధికారులతో కొద్ది నెలలుగా సంప్రదింపులు జరుపుతోంది. తాము సూచించిన అదనపు భూమిని కేటాయిస్తే నిర్మాణ వ్యవహారాలను మొదలు పెడతామని ఇప్పటికే లేఖలు రాశారు. ఇప్పుడు భూసేకరణ చివరి దశకు రావడంతో కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్ జిల్లా మామునూరులో హైదరాబాద్ చివరి నిజాం 706 ఎకరాల విస్తీర్ణంలో ఎయిర్ స్ట్రిప్ నిర్మించారు. 1930లో భారత్ - చైనా యుద్ధ సమయంలో ప్రభుత్వ విమానాల హ్యాంగర్ గా దీన్ని వినియోగించారు. అప్పట్లో అతిపెద్ద రన్ వేగాగా కూడా ఈ విమానాశ్రయం గుర్తింపు పొందింది. ప్రస్తుతం దీనికి అదనంగా మరో 253 ఎకరాలు సేకరిసతున్నారు. విమానాశ్రయం నిర్మాణానికి 400 రూపాయల కోట్ల నుంచి 450 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. భూమి మినహా మొత్తం కేంద్రమే భరిస్తుంది. శ్రీకాకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు కేంద్ర విమానయాన శాఖా మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరవతా తెలుగు రాష్ట్రాల్లో ఎయిర్ పోర్టుల పనులు జోరందుకుంటున్నాయి. ఈ క్రమంలో .. తెలంగాణలో వయబులిటి ఉన్న ఎయిర్ పోర్టులను వీలైనంత త్వరగా అందుబాటులోకి తేవాలని నిర్ణయించుకున్నారు. వరంగల్ ఎయిర్ పోర్టుకు మంచి డిమాండ్ ఉంటుందన్న అంచనాకు రావడంతో నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. డిసెంబర్ నాటికి పూర్తి తెలంగాణలో ప్రస్తుతం శంషాబా ద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి మాత్రమే విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. పొరుగు రాష్ట్రాల్లో మూడు, నాలుగు చోట్ల విమానాశ్రయాలు అందుబాటులో ఉండగా.. తెలం గాణలో మాత్రం ఒక్కటే విమా నాశ్రయం ఉంది. దీంతో తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. వరంగల్, కొత్త గూడెం, రామగుండం, ఆదిలాబాద్‌లో నాలుగు కొత్త ఎయిర్‌పోర్టులు నిర్మించాలని ప్రతిపాదించి కేంద్రానికి పంపింది. ఇందులో వరంగల్ మామూనూరు ఎయిర్ పోర్టుపై కీలక అప్డేట్ వచ్చింది. బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అన్ని అనుమతులు ఇస్తూ.. ఎయిర్ పోర్ట్స్ అథారిటీ (ఏఏఐ) నిర్మాణం ప్రారంభించడానికి వీలుగా సంబంధిత ఫైల్‌పై కేంద్ర విమానాయనశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు శుక్రవారం సంతకం చేశారు. మామునూరులో ఎయిర్ పోర్టు నిర్మాణానికి మొత్తం 949.14 ఎకరాల భూమి అవసరం కాగా.. ఇప్పటికే 696.14 ఎకరాల భూమి సేకరించారు. మరో 253 ఎకరాలు కావాలని ఏఏఐ ■ మిగతా 2లో..

# కేంద్రం తెలంగాణకు 10 లక్ష కోట్లు ఇచ్చింది

**హైదరాబాద్ , తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**



ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో, దానిని కప్పిపుచ్చుకునేందుకే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై విమర్శలు చేస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేంద్రం గత పదేళ్లలో తెలంగాణకు పది లక్షల కోట్లు ఇచ్చిందని, రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటామని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి తనపై చేసిన విమర్శలను తిప్పికొట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత వారం రోజులుగా బీజేపీపైనా, వ్యక్తిగతంగా తనపైనా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణకు ప్రాజెక్టులు, నిధుల కేటాయింపును అడ్డుకుంటున్నానని తనపైన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతోందని, అభయ హస్తం పేరుతో ఆరు గ్యారంటీలు, హామీలు ఇచ్చి విస్మరించిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డిపై అసంతృప్తి వ్యక్తం అవుతోందని, తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి మాటలను పట్టించుకోవడం లేదని అన్నారు. తాను సిద్ధాంతానికి, విలువలకు కట్టుబడి ఉండే వ్యక్తినని, సీఎం వైఫల్యాలు, అసమర్థతను తనపైన రుద్దితే సహించబోనని స్పష్టం చేశారు. కంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నపుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రాజెక్టులకు కేటాయింపులు చేయాలని సూచించారు. రీజినల్ రింగ్ రోడ్డుకు ప్రధానిని తానే ఒప్పించానని, రీజినల్ రింగ్ రోడ్డు తొలి ఫేజ్‌కు త్వరలోనే నిధులు విడుదల అవుతాయని తెలిపారు. అలాగే దక్షిణాదిలో లోక్‌సభ సీట్లు తగ్గుతాయని గగ్గోలు పెడుతున్నారని, సీట్లు తగ్గిస్తామని కేంద్రం చెప్పిందా లేదా మోదీ, అమిత్ షా చెప్పారా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ పాత మిత్రులని, కేసీఆర్ కాంగ్రెస్‌తో కలిసి పని చేశారని గుర్తు చేశారు. ఎస్ఎల్బీసీ దగ్గర పనులు జరుగుతుంటే వెళ్లి రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు.

# పక్షుల ప్రాముఖ్యతపై అవగాహన పెంచుకోవాలి

**మంచిర్యాల, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**




పర్యావరణ పరిరక్షణలో పక్షుల ప్రాముఖ్యతపై అవగాహన పెంచుకోవాలని ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ సువర్ణ అన్నారు. మంచిర్యాలలోని కలెక్టర్ కార్యాలయంలో బర్డ్స్ ఫెస్టివల్‌పై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. అటవీ శాఖ, వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్, నేచర్ కన్జర్వేషన్ ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీఎఫ్ డాక్టర్ సువర్ణ మాట్లాడుతూ పక్షులు ఎంతో జీవవైవిధ్యంతో పర్యావరణాన్ని పరిరక్షిస్తూ మానవాళికి మేలు చేస్తున్నాయన్నారు. పక్షుల సంరక్షణకు, వాటిపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడానికి ఇలాంటి బర్డ్స్ ఫెస్టివల్ వర్క్‌షాప్‌లు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. పక్షుల సంరక్షణ ఒక హాబీగా చేసుకోవాలని, ఇందుకోసం కార్పొరేట్ కంపెనీలు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. పర్యావరణంలో పక్షుల శబ్దాలను పరిశీలిస్తూ వాటి గురించి నిపుణుల సహాయంతో తెలియని విషయాలు తెలుసుకోవాలన్నారు. హైదరాబాద్ వంటి నగరాల్లో కాకులు చాలా వరకు అంతరించిపో యాయని, కాకి కనపడితే ఒక ఆశ్చర్యంగా చూసే రోజులు వచ్చాయని పేర్కొన్నారు. రాష్ట్ర పక్షి అయిన పాలపిట్టను దసరా పర్వదినాల్లో బంధించి చూడటం నేరమని, దానిని సహజ సిద్ధంగానే చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ లో సంచరించే వివిధ రకాల పక్షులతో కూడిన బ్రోచర్ ను విడుదల చేశారు. వర్క్‌షాప్‌లో దేశం లోని వివిధ ప్రాంతాల్లో సంచరిస్తున్న పక్షుల వివరాలను, వాటి జీవన విధానం, పర్యావరణంలో వాటి పాత్రపై పక్షుల పై పరిశోధనలు చేస్తున్న పలువురు ప్రముఖులు వివరించారు. ఈ కార్యక్రమంలో కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం, సీసీ ఎఫ్ శరవణన్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల అటవీ శాఖ అధికారులు శివ ఆశిష్ సింగ్, నీరజ్ కుమార్, మంచిర్యాల ఎఫ్‌డీవో సర్వేశ్వర్ రావు, వరల్డ్ వైల్డ్ లైఫ్ అధికారులు ఫరిదా తంపాల్, బండి రాజశేఖర్, స్వచ్ఛంద సంస్థల ప్రముఖులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే తీన్మార్ మల్లన్న సస్పెండ్

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**



కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెన్షన్‌పై టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. తీన్మార్ మల్లన్న విషయంలో ఏఐసీసీ నిర్ణయం తీసుకుందన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాలతోనే తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరించేవారికి ఇది ఒక హెచ్చరిక అని ఆయన తెలిపారు. భవిష్యత్‌లో ఎవరైనా పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై ఆ పార్టీ వేటు వేసిన సంగతి తెలిసిందే. తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఫిబ్రవరి 5న తీన్మార్ మల్లన్నకు కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ వ్యతిరేక చర్యలపై మల్లన్నను కమిటీ వివరణ కోరింది. ఫిబ్రవరి 12వ తేదీలోపు వివరణ ఇవ్వాలని మల్లన్నకు కమిటీ గడువు ఇచ్చింది. వివరణ ఇవ్వకపోవడంతో తీన్మార్ మల్లన్నపై కాంగ్రెస్ పార్టీ వేటు వేసింది.

# నడ్డా వారసుడి కోసం రంగం సిద్ధం..?

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :**

వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారం సాధించి, దేశంలోని అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీకి నెక్స్ట్ బాస్ ఎవరనే ప్రశ్న ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. జేపీ నడ్డా తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎవరు వస్తారని ఆ



# బీఆర్ఎస్ శ్రేణులపై కాంగ్రెస్ గూండాల దాడి దుర్మార్గం

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**

ఏడాది కిందటి వరకు శాంతియుతంగా ఉన్న తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హింస, నేరాలు పెరిగిపోతున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్యనాయక్ తండాలో తాజాగా బీఆర్ఎస్ కేడర్‌పై జరిగిన దాడే దీనికి నిదర్శనమని ఆయన చెప్పారు. కాంగ్రెస్ వస్తే మార్పు వస్తుందని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ శ్రేణులను ఉసిగొల్పుతూ నిజంగానే మార్పు తెచ్చారు. కాంగ్రెస్ మార్క్ ఎమర్జెన్సీని ఆ పార్టీ కొల్లాపూర్‌లో అమలు చేయిస్తోంది. సాతాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై దాడి జరిగి ఒక రోజు గడవక ముందే నార్యానాయక్ తండాలో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోయారు. ప్రజాస్వామ్యంలో.. ■ మిగతా 6లో..

# తెలంగాణ అవ్వల్ దర్జాగా నిలుస్తుంది..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**




ఈ రాష్ట్రానికి కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే.. దేశంలో తెలంగాణ అవ్వల్ దర్జాగా నిలుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఏనాటికైనా ఎట్టి పనికైనా, మట్టిపనికైనా మనోడే ఉండాలి. తెలంగాణ మీద కేసీఆర్‌కున్న ప్రేమలో ఒక్క శాతం కూడా కాంగ్రెస్, బిజెపి నాయకులకు ఉండదు. ఎన్నటికైనా ఈ రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు, రాష్ట్ర ప్రయోజనాలకు శ్రీరామరక్ష కచ్చితంగా కేసీఆర్ నాయకత్వం తప్ప కాంగ్రెస్, బీజేపోళ్లని ఎన్నటికీ కాదు. మీరు ఇది యాది పెట్టుకోవాలి. 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా రాష్ట్రానికి వచ్చింది గుండు సున్నా అంటే.. కచ్చితంగా అక్కడ కొట్లాడేటోడు లేకపోవడం. కేసీఆర్ దళం, బలం, గళం లేకపోవడమే దానికి కారణం. మనోళ్లను ఓడగొట్టి.. వేరే వాళ్ల దగ్గర దరఖాస్తు పెట్టుకునే దౌర్భాగ్యం మనకెందుకు..? అదే మనోడు ఉంటే బరాబర్ అడుగుతాం అని కేటీఆర్ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికైనా.. పార్లమెంట్ ఎన్నికైనా.. ఎగరాల్సింది గులాబీ జెండానే.. అప్పుడే తెలంగాణ నిలుస్తుంది. గెలుస్తుంది. రేపటి రోజున కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ అవ్వల్ దర్జాగా నిలుస్తుంది. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఆడబిడ్డలు ప్రజలు బుద్ధి చెప్పాలి. రాబోయే ఉప ఎన్నికల్లో గెలిచి కార్తీక్ రెడ్డి కచ్చితంగా అసెంబ్లీకి వస్తాడని కేటీఆర్ చెప్పారు.

# నెల రోజుల పాటు కాచిగూడ-నిజామాబాద్ డెమూ రైళ్లు రద్దు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**

కాచిగూడ-నిజామాబాద్ మధ్య నడిచే (77601/77602)డెమూ రైళ్లను శనివారం నుంచి మార్చి నెలాఖరు దాకా రద్దు చేసినట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది. కాచిగూడ-నిజామాబాద్ సెక్షన్‌లో ట్రాక్ పునరుద్ధరణ పనులు జరుగుతున్న కారణంగానే ఈ రైళ్లను రద్దు చేసినట్లు సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు. ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌కు అదనంగా ఏసీ చైర్‌కార్ లింగంపల్లి-విజయ వాడ మధ్య నడిచే ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (ఎంప్లాయీస్ ట్రైన్)కు అదనంగా మరొక ఏసీ చైర్‌కార్‌ను జత చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది.. ■ మిగతా 6లో..



# కాంగ్రెస్ పార్టీ తీరుపై ఆ పార్టీ ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**

కాంగ్రెస్ పార్టీ తీరుపై ఆ పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడుతున్నవారికి సరైన ప్రాధాన్యం ఇవ్వడంలేదని అన్నారు. నిన్నమొన్న పార్టీలో చేరినవాళ్లకు పదవులు కట్టబెట్టి అందలం ఎక్కించడం ఏమాత్రం సబబుకాదని వ్యాఖ్యానించారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఈ విధంగా పార్టీ తీరుపై అసంతృప్తి గళం వినిపించారు. తెలంగాణ మంత్రివర్గంలో రంగారెడ్డి జిల్లాకు ప్రాధాన్యం ఇవ్వకపోవడంపై కూడా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న జిల్లా రంగారెడ్డి జిల్లానేనని, అలాంటి జిల్లాకు అన్యాయం చేయొద్దని అన్నారు. గతంలో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు కనీసం ఆరుగురు మంత్రులు ఉండేవాళ్లని, ఇప్పుడు ఎంతమంది ఉన్నారని ప్రశ్నించారు. ఒకవేళ సామాజిక సమీకరణలు అడ్డువస్తున్నాయంటే రాజకీయాల నుంచి తప్పుకునేందుకు తాను సిద్ధంగా ఉన్నానని రంగారెడ్డి చెప్పారు. జిల్లా అభివృద్ధి.. ■ మిగతా 6లో..

### కాంగ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా

# మురళీ నియామకం!

**సత్తుపల్లి ఆర్‌సి, తెలంగాణ ముచ్చట్లు :**



వేంసూరు కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా మండల పరిధిలోని మర్లపాడు గ్రామానికి చెందిన మురళీరాజు శుక్రవారం హైదారాబాద్‌లో నియామకం అయ్యారు.మురళీ రాజు వ్యవసాయ కూలి కుటుంబంలో జన్మించి,భవన నిర్మాణ రంగంలో పెయింటింగ్ వర్కర్ గా పని చేసి సత్తుపల్లి పట్టణంలో ఓ సెల్ పాయింట్ లో ఉద్యోగిగా పని చేసి స్వయంకృషితో ఎస్.ఏమ్.ఎస్.సెల్ పాయింట్ అనే వ్యాపార సంస్థను ఏర్పాటు చేసుకొని అధినేతగా ప్రస్తుతం కొనసాగుతున్నారు.మురళీ రాజు ఆదర్శ ప్రేమ వివాహం చేసుకొని గ్రామంలో యువతకు ఆదర్శంగా నిలిచారు.అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా నియమించిన విషయాన్ని గ్రామానికి చెందిన మాజీ ఎం పీటీసీ,కాంగ్రెస్ నేత రాఘవరెడ్డి తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక ప్రతినిధి గోదా నాగబాబుకు చరవాణి ద్వారా తెలిపారు.మురళీరాజుకు గ్రామ ప్రజలు,యువకులు సోషల్ మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

### రాచమళ్ళకు నివాళులు అర్పించిన

# తుమ్మల తనయుడు యుగంధర్



**సత్తుపల్లి,రూరల్, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మంజిల్లా సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం గ్రామంలో మాజీ సర్పంచ్,విశ్రాంత ఉపాధ్యాయులు రాచమళ్ళ కృష్ణమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించారు.అట్టి విషయాన్ని తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ శనివారం రాచమళ్ళ స్వగృహానికి వెళ్లి కృష్ణమూర్తి చిత్రపటానికి పుష్పాలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నేత తుమ్మల వర్గీయులు వినుకొండ కృష్ణ,రాచమళ్ళ రాము,నవీన్,వంకదారు వాసు,దిలీప్,బాలాజీ, వందనపు వెంకటేశ్వరరావు, నాగేంద్రరావు,సత్యనారాయణ పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి చేయూత




**జఫర్గడ్ ,తెలంగాణ ముచ్చట్లు:**

మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో గత పది రోజుల క్రితం మారపల్లి మధుకర్ మరణించగా శనివారం జరిగిన దశదిన కర్మలో మధుకర్ తో కలసి 10వ(97-98 బ్యాచ్) తరగతి చదువుకున్న చిన్న నాటి మిత్రులు వారి కుటుంబానికి అండగా రూ 30000 వారి చిన్న కూతురూ వర్షిత లక్ష్మి పేరు మీద సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు,బాబు, సంపత్, భాస్కర్, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.






# ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాల నివారణపై సమావేశం




**భూపాలపల్లి, తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :**

నేటి డిజిటల్ యుగంలో ఆన్లైన్‌లో కేసులను ఎలా ఫైల్ చేయాలి, ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాల పట్ల ఎలా జాగ్రత్త వహించాలి అనే అంశాల మీద జిల్లా కోర్టులో శనివారం సమావేశాలు జరిగాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యి సమావేశాల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ లిటరసీ అనేది చాల ముఖ్యం అన్నారు. కేసుల ఈ ఫైలింగ్ విధానం తెలిసినప్పుడు దేశ వ్యాప్తంగా ఎక్కడైన కేసులను వేసుకునే వీలుంటుందని తెలిపారు. విలువైన సమయం, డబ్బులు పొదుపు అవుతాయని మరియు ప్రయాణ భారం తగ్గుతుందని జడ్జి గారు అన్నారు. ఈ రోజుల్లో ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాలు ఎక్కువయ్యాయని వాటి పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, సోషల్ మీడియా, ఏటిఎంల ద్వారా పెద్ద ఎత్తున ఆర్థిక నేరాలు జరుగుతున్నాయని, జాగ్రత్త వహించాలని అన్నారు. రిసోర్స్ పర్సన్‌లు పి. సాయి చరణ్, కే. రాకేష్, ఐసిఐసిఐ బ్యాంకు ప్రతినిధులు అనిల్, శ్రీకాంత్‌లు పిపిటి ప్రెసెంటేషన్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్ర రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ అక్షయ, అసిస్టెంట్ చీఫ్ లీగల్ ఎయిడ్ శ్రీమతి జి. ప్రియాంక, జి.పి. ఇందరపు శివకుమార్, న్యాయవాదులు ఆనంద రావు, రవీందర్, పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు సైన్స్ దిక్సూచి

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**





ఖమ్మం జిల్లా,సత్తుపల్లి రూరల్ నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సత్తుపల్లి బ్రాంచ్ నందు జాతీయ విజ్ఞాన సదస్సు సందర్భంగా అకాడమీ ఫెయిర్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు విన్నూత ఆలోచనలతో తయారు చేసిన నమూనాలను ఎందరినో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి నక్క. రాజేశ్వరరావు విద్యార్థులతో కలిసి నమూనాలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో సైన్స్ అధిక పాత్ర పోషిస్తుందని విద్యార్థుల జీవితంలో వెలికి తీసేలా ఉపాధ్యాయులు బోధన, తల్లిదండ్రులు సహకారం ఉండాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ టి.శ్రీనివాస్ రెడ్డి, ఏజీఎం.రాంకీ పాటు, కోఆర్డినేటర్లు వినోద లక్ష్మి, అకాడమీ డెన్.రవీంద్ర, ఏవో. జగదీష్ బృందం పాల్గొన్నారు. వీపీలు.రమ్య అనూష విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి విజయవంతం చేసిన యాజమాన్యం, తల్లి తండ్రులకు, ఉపాధ్యాయ బృందం లందు పాఠశాల ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు.



### పదవి విరమణ పొందిన ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలం వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా పనిచేసి పదవి విరమణ పొందిన శేఖరాచారిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఈఓ మరియు ప్రధానోపాధ్యాయులు బాణం విష్ణు పాల్గొని ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయులు బాణం విష్ణు మాట్లాడుతూ.. నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడి పాత్ర చిరస్మనీయంగా మిగిలిపోతుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దిశా నిర్దేశం చేయడంలో ఉపాధ్యాయుడు పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ఉద్యోగ నిర్వహణలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులు శేఖరాచారి దంపతులను శాలువా, పూలమాలతో సత్కరించి, సన్మాన పత్రాన్ని అందజేశారు. పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులు శేఖరా చారి కి తోటి ఉపాధ్యాయులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వెల్టూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనీ వీధి నిర్వహణలో నాకు సహకరించిన తోటి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉపాధ్యాయులు శేఖరా చారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాణం విష్ణు, డిసిఇబి చైర్మన్ చంద్రశేఖర్, మోజర్ల మద్దిగట్ల ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటనారాయణ, రమేష్, శ్రీనివాస్, దేవేంద్రం, మునీరుద్దీన్, మల్లయ్య, రవికుమార్, గోపాల్, ప్రశాంతి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా అమరులకు ఘన నివాళి




**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా కేంద్రంలో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ ఎఫ్, ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని కొవ్వొత్తులతో మాదిగ అమరులకు ఘనంగా నివాళి అర్పించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గద్వాల కృష్ణ మాదిగ ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు, గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త, హాజరై మాట్లాడుతూ.. మాదిగ అమరులను స్మరిస్తూ సామాజిక,సమానత్వపు పోరులో మాదిగల అస్థిత్వపు, ఆత్మగౌరవ జెండాను పట్టి జాతి భావితరాల భవిష్యత్తు కోసం తమ విలువైన ప్రాణాలను తృణప్రాయంగా వదిలిపెట్టి పాలకుల మోసాన్ని సహించక న్యాయమైన హక్కుల యుద్ధంలో నెలకొరిగిన మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి.. వారు చూపిన ఉద్యమస్ఫూర్తి, ఆచరణ, త్యాగనిరతి, పోరాటంమరువలేనిది..అమరుల ఆకాంక్ష ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనే.. అందుకు అమరులు ధారపోసిన నెత్తుటి చుక్కల సాక్షిగా వర్గీకరణను సాధిస్తాం.. ఎ,బి,సి,డిలనే నివాళిగా అర్పిస్తాం. అమరుల త్యాగాలను మరువం.. మోస కారి పాలకులను విడువం. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జాతి అభ్యున్నతికై శ్రమిస్తాం, అన్నికులాలను ఏకం చేస్తూ ఐక్యతతో అసమానతలు లేని సమసమజాన్ని నిర్మిస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో బోరెల్లి వెంకటయ్య మాదిగ, ఎంఈఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి పరశురాముడు మాదిగ, ఎంఎస్ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజారాం ప్రకాష్ ప్రజా వాగ్దేయకారుడు,గంధం నాగరాజు మాదిగ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్ కమిటీ సభ్యులు ఎడవల్లి వీరప్ప ,బేడ బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షులు బాలమియా, మధు మాదిగ ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా వనపర్తి మండలం శ్రీకాంత్ రమేష్ సీపీఐ పట్టణ అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వనపర్తిలో సీఎం బహిరంగ సభకు తరలిరండి

**-1000 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**- వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లా పర్యటనకు విచ్చేస్తున్నారని పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి సూచన మేరకు వన పర్తిలో 1000 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభి మానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సీఎం పర్యటనను, బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.



### సర్ ఖానా భవన నిర్మాణానికి విరాళం

# అందించిన రంగు హరీష్

**చిల్పూర్,తెలంగాణ ముచ్చట్లు:**

గ్రామంలో ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించే పీరీల పండుగ సందర్భంగా నిర్మించనున్న ఆసర్ ఖానా భవన నిర్మాణానికి స్టేషన్ ఘన్పూర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రంగు హరీష్ గౌడ్ రూ.5,000 విరాళం అందించారు. సందర్భంగా హరీష్ గౌడ్ మాట్లాడుతూ, సాంప్రదాయ పండుగలు, ఆరాధనా స్థలాల అభివృద్ధికి అందరూ సహాయపడాలని, ఈ తరహా కార్యక్రమాల్లో ముందుండి పాల్గొనడం గ్రామా అభివృద్ధికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. గ్రామానికి ఏదైనా అవసరం ఉంటే సహాయ సహకారాలు అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు.గ్రామ ప్రజలు, పెద్దలు పలువురు ఆయనకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎండీ హిమామ్, దిండిగాలా రాజయ్య, భాషబోయినా రాజు, గుర్రపు రాజు, దిండిగాలా కిషన్, రొయ్యల రాజు, భర్మ చంద్రలింగం తదితరులు పాల్గొన్నారు



### కడియం చిత్రపటానికి జలాభిషేకం

**-శ్రీపతిపల్లి త్రాగునీటి సమస్య పరిష్కారం**

**-బోర్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**చిల్పూర్,తెలంగాణ ముచ్చట్లు:**

శ్రీపతిపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా త్రాగునీటి సమస్య తీవ్రతరమైంది. ఈ పరిస్థితిని గ్రామ పెద్దలు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే అధికారులను ఆదేశించి కొత్త బోర్ వేయించి సమస్య పరిష్కరించారు.తాజాగా బోర్ నీరు అందుబాటులోకి రావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞతగా, కొత్త బోర్ నీళ్లతో ఆయన చిత్రపటానికి గ్రామస్థులు జలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని ఎమ్మెల్యే దయాదృష్టిని కొనియాడారు.

# ఎయిర్‌పోర్టు పనులు పరుగులు

● మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఆ భూమిని సేకరించే ప్రక్రియ ప్రస్తుతం చురుగ్గా సాగుతోంది.మామునూరు బ్రౌన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నుంచి ఈ ఏడాది డిసెంబరులోగా విమానాలు నడిపించేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో టెర్మినల్ నిర్మాణానికి ఈ నెలలోనే డిజైన్లు తయారు చేయనున్నారు. అనందరం టెండర్లు పిలవాలని యోచిస్తున్నారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి తొలిదశ పనులు పూర్తిచేసి రాజధాని హైదరాబాద్ నగరంతో పాటు.. దక్షిణాదిలోని ప్రముఖ ప్రాంతాలకు విమానాలు నడిపించాలని టార్గెట్ పెట్టుకున్నారు.సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు ఇటీవల జిల్లా ఇంఛార్జ్ మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇతర మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు ఎయిర్‌పోర్టు పనుల పురోగతిపై పలుమార్లు అధికారులతో సమీక్షలు నిర్వహించారు. క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన పనులపైనా ఏఏఐతో పాటు రాష్ట్ర ఉన్నతాధికారులకు కీలక సూచనలు చేశారు. ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే.. ఉమ్మడి కరీంనగర్, ఖమ్మం, నల్గొండ ప్రజలకు ఎయిర్ కనెక్టివిటీ సౌకర్యాలు మెరుగుపడనున్నాయి.

# దివ్యాంగులకు యూడిఐడి నెంబర్ జనరేట్ చేయాలి

- నూతన దివ్యాంగులకు మీ సేవా ద్వారా యూ.డి.ఐ.డి కార్డు దరఖాస్తు
- సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి దివ్యాంగులకు డిఆర్‌డిఓలు యూడిఐడి జనరేట్ చేయాలి
- మార్చి 01 నుంచి సదరం సర్టిఫికెట్ విధానానికి స్వస్తి.. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల జారీ
- యూ.డి.ఐ.డి కార్డుల దివ్యాంగులకు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉపయోగపడుతాయి
- సోలార్ విద్యుత్ ప్లాంట్ల డిపిఆర్‌లను తయారు చేయాలి
- యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్‌లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పిఆర్ శాఖ కార్యదర్శి




**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
ప్రతి దివ్యాంగులకు యూడిఐడి నెంబర్ జనరేట్ చేయాలని పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య అన్నారు. శనివారం పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్‌ల పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ కార్యదర్శి దివ్య మాట్లాడుతూ, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరన్ సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీ కు బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని అన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతం తో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి అడ్రస్ కు అందుతుందని ఆమె తెలిపారు. అందులకు విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూడిఐడి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూ.డి.ఐ.డి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28, 2025 వరకు జారీ చేసిన సదరన్ సర్టిఫికెట్లతో చేయుట పెన్షన్, ఇతర సదుపాయాలను మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూడిఐడి కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూడిఐ.డి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు, సీసీలకు ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూడిఐడి దరఖాస్తుల నమోదు పై అవగాహన శిక్షణ అందించాలని అన్నారు. ఆసుపత్రిలో యూడిఐడీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వస్తువులు కల్పించాలని అన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి నూతనంగా కావాల్సిన వస్తువుల ప్రతిపాదనలు అందజేయాలని ఆమె కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూడిఐడి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడిఐడి కార్డు జనరేట్ చేయాలని అన్నారు. ప్రధానమంత్రి కుసుం పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాలలో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేసే విధంగా డి.పి.ఆర్.లను తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. వ్యవసాయ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులు, ప్రధానమంత్రి కుసం పథకం వినియోగించుకొని రైతులు మహిళా సంఘాల ద్వారా నడిపేలా చిన్న చిన్న సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ మేన శ్రీను, డిడబ్ల్యూఓ జయంతి, మెడికల్ సూపర్డెంట్ సంబంధిత జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో జాగిలాల పాత్ర కీలకం..



**పెద్దపల్లి, తెలండాణ ముచ్చట్లు**
నేరాల నియంత్రణలో, నార్కోటిక్, ఎక్సప్లోసివ్ గుర్తింపు లో పోలీస్ఇ జాగిలాల పాత్ర చాలా కీలకమని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్( ఐజీ) అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ లో ఏడాది పాటు శిక్షణ పొందిన 24వ బ్యాచ్‌కి చెందిన జాగిలాలు శుక్రవారం పాసింగ్ అవుట్ పూర్తి చేసుకొని మూడు జాగిలాలు అందులో మూడు డాగ్స్ నార్కొటిక్ డాగ్ (జెస్సి) గంజాయి, మత్తు పదార్థాల గుర్తింపులో, స్నిపర్ డాగ్ (రైడర్) ఎక్స్ ప్లోజివ్ గుర్తింపులో, ట్రాకర్ డాగ్ (ట్రెసన్) వివిధ రకాల నేరాలకు పాల్పడిన నిందితులను గుర్తించడంలో సంవత్సర. కాలం శిక్షణ పొంది కమిషనరేట్ కు రావడం జరిగింది. డాగ్స్ , డాగ్స్ హాండ్లర్స్ సీపీని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ......నేరాల నియంత్రణలో పోలీసులకు జాగిలాలు ఎంతో సహకరిస్తాయని అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరం జరిగిన చోట పరిసరాల్లో వాసన చూసి నిందితులు, అనుమానితులను, నేరస్తులను త్వరగా గుర్తించడానికి జాగిలాలను ఉపయోగించడం జరుగుతుందని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి పట్టుకోవంలో, ఎక్స్ప్లోజివ్స్, బాంబ్స్ ను గుర్తించిన విధంగానే డ్రగ్స్, గంజాయిని ట్రేస్ చేసేందుకు ఈ నార్కోటిక్ స్నిఫర్ డాగ్స్ కీలక పాత్ర ఉంటుందని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్‌సి రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్‌ఐలు వామనమూర్తి, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, సిసి హరిష్, పాల్గొన్నారు.

# టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం

**పెద్దపల్లి, తెలంగాణ ముచ్చట్లు**
టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం అవుతున్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలోని నిరుద్యోగ విద్యార్థిని విద్యార్థులు ఇటీవల రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు ప్రారంభించిన టువంటి నైపుణ్యాభివృద్ధి కేంద్రం టాస్క్ ద్వారా వివిధ కోర్సులకు సంబంధించి శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. వెబ్ అప్లికేషన్స్, జావా ప్రోగ్రామింగ్, పైతాన్ ప్రోగ్రామింగ్, సి ప్రోగ్రాం సి ప్లస్ ప్రోగ్రామింగ్ టాటా ప్లస్ ప్రోగ్రామింగ్, అర్థమెటిక్ అండ్ రీజనింగ్, ప్రజెంటేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ ,టాలీ ,జిఎస్టి పై కోర్సులలో విద్యార్థులు ముఖ్యంగా ఇంజనీరింగ్ డిగ్రీ ఎంసీఏ పాలిటెక్నిక్ చదువుతున్న లేదా పూర్తి చేసిన విద్యార్థులు శిక్షణ తీసుకోవడానికి అర్హులని అన్నారు. శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు ఈ సెంటర్లోనే వివిధ బహుళ జాతి సంస్థల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు జాబ్ మేళా కూడా నిర్వహించారు. ఇటీవల యాక్సిస్ బ్యాంక్ నిర్వహించిన జాబ్ మేళాలో మా సెంటర్లో శిక్షణ తీసుకున్న విద్యార్థులు భవాని రసజ్ఞ



హేమంత్‌లకు 2.4 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు లభించాయని టాస్క్ మేనేజర్ గంగ ప్రసాద్ తెలిపారు. ఔత్సాహి కులైన నిరుద్యోగ విద్యార్థులు అందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని,ఆసక్తి కల విద్యార్థులందరూ టాస్క్ కేంద్రానికి వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని, పెద్దపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరములకు పెద్దపల్లి ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో గల టాస్క్ ఆఫీసులో సంప్రదించగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళి

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**
ధర్మసాగర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోంపల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాదిగ అమరవీరులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఎస్‌పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగలు మాట్లాడుతూ. ..“మాదిగ అమర వీరులారా, మీ త్యాగాలను జాతి ఎన్నటికీ మరువదు. మీరు చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధించగలిగాం. అది సంపూర్ణంగా అమలవడమే లక్ష్యంగా, మాదిగ హక్కుల సాధనకు మాన్యులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిరంతరం పోరాడతాం. భవిష్యత్తు తరాలకు మీ త్యాగాలను చరిత్రగా అందించడమే మా బాధ్యత!”అని తెలిపారు. పోరాట గమనంలో అమరులైన వారి స్మృతులను సత్కరించడం తో పాటు, అనారోగ్య కారణాల వల్ల ప్రాణాలు కోల్పోయిన ఉద్యమకారులకు కూడా ఈ సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. 30 ఏళ్లుగా ఈ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి త్యాగాలను గుర్తించు కుంటూ, మాదిగ సామాజిక న్యాయం కోసం చేసిన కృషికి జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో తెలబండ్ల రవి మాదిగ, సిర్రా నాగేశ్వరరావు మాదిగ, మీరా సాహెబ్ మాదిగ, గింజారపు ప్రభాకర్ మాదిగ, పొన్నాల సురేందర్ మాదిగ, నడిమింట్ల దామోదర్ మాదిగ, ములుగు




మహేష్ మాదిగ, దర్శనాల భారతి మాదిగ, పెద్దాడ ప్రకాష్ రావు మాదిగ, నకిరేకంటి యాకయ్య మాదిగ, పాముల సుబ్బయ్య మాదిగ, వేల్పుల సూరయ్య మాదిగ పాల్గొన్నారు.



# పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**పెద్దపల్లి- తెలంగాణ ముచ్చట్లు :**
విధులను పారదర్శకంగా నిర్వహిస్తూ మన పరిధిలోని వార్డులను మోడల్ వార్డులుగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం ఎన్టిపిసి లోని మిలీనియం ఆడిటోరియం లో నూతనంగా గ్రూప్ 4 ద్వారా ఎంపికైన వార్డ్ అధికారులు జూనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అకౌంట్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణ మున్సిపల్ చట్టం పై నూతనంగా ఎంపికైన వార్డు అధికారులు, ఇతర గ్రూప్ 4 ఉద్యోగులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వార్డులో పారిశుధ్య పనులను ప్రతి రోజు పర్యవేక్షించాలని, వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు, త్రాగు నీటి సరఫరా, వివిధ రకాల సేవలు ప్రజలకు త్వరితగతిన అందేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణంలో గ్రీనరీ పెరిగేందుకు అవసరమైన చర్యలు పటిష్టంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ ప్లేసెస్‌లో పారిశుధ్యం పకడ్బందీగా ఉండేలా చూడాలని, రోడ్లపై ఎక్కడ చెత్త ప్లాస్టిక్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ తెలిపారు. వార్డులలో చేపట్టే అభివృద్ధి పనులలో నాణ్యత తగ్గకుండా పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్‌కు బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం





**మందమర్రి టౌన్, తెలంగాణ ముచ్చట్లు :**
మందమర్రి ఏరియాలోని కేకే గ్రూప్ ఏజెంట్‌గా విధులు నిర్వహించి పదోన్నతిపై కొత్తగూడెం కార్పొరేట్ కు బదిలీపై వెళుతున్న రామదాసును సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్, కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారికి ఉన్నత పదవులు రావడంతో పాటు స్థాన చలనం అనివార్యమని అన్నారు. విధి నిర్వహణలో ఏరియాకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్‌ఓటుజిఎం విజయ ప్రసాద్, జనరల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది, ఎన్ని గనుల, డిపార్ట్మెంట్ల హెచ్‌ఓడిలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**
ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన, హెడ్ కానిస్టేబుల్ గుండు నాగభూషణంను ఎస్పీ శాలువా, పులమాలలతో ఘనంగా సత్కరించి, ఆయన సతీమణి పద్మకు గృహొపకరణాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు, కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని పేర్కొన్నారు. సుమారు 40 సంవత్సరాల పాటు సర్వీస్ పూర్తి చేసిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా, వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు, ఏదేని సమస్య ఉంటే రిటైర్డ్ ఉద్యోగులు తనను సంప్రదించాలని ఎస్పి గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్‌లు నగేష్, కిరణ్, శ్రీకాంత్, రత్నం, పోలీసు అధికారుల సంఘం నేత యాది రెడ్డి, పదవి విరమణ పొందిన నాగ భూషణం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 14 ఏళ్ల లోపు బాలికలకు ఉచిత కేన్సర్ వ్యాక్సిన్



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**
మారుతున్న జీవినవిధానంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కేన్సర్ వ్యాధులు పెరుగుతున్నారని, గతంలో నిర్దిష్టమైన వ్యసనాలు ఉన్నవాళ్లే కేన్సర్ బారిన పడేవారని, ఇప్పుడు పిల్లలతో సహా అన్ని వయస్సుల వారిలోనూ ఈ లక్షణాలు కనిపిస్తున్నాయని మహారాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తెలిపారు. ఇది తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. 14 ఏళ్ల లోపు బాలికలకు ఉచిత వ్యాక్సిన్ సదుపాయం కల్పించాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి అజిత్ పవార్‌ను కోరామని, ఆయన వెంటనే అంగీకరించారని తెలిపారు.

## సీఎంను కలిసిన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు



**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :** వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కోరికైన మామునూరు విమానాశ్రయ అనుమతులు రావడం కోసం కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డిని ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు ఎంపీలు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసం నందు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డిః, ఎంపీలు కావ్య, బలరాం నాయక్, ప్రభుత్వ విప్పులు రామచంద్రనాయక్, లక్ష్మణ్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి , నాయిని రాజేందర్ రెడ్డి , రేవూరి ప్రకాష్ రెడ్డి, భూక్యా మురళి నాయక్‌తో కలిసి వర్ధన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దోమ్మాటి సాంబయ్య, మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు



**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :** మామునూరు విమానాశ్రయాన్ని పునరుద్ధరించాలనే దశాబ్దాల కల సాకారం చేసినందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజా వేదిక తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తిరుణహరి శేషు తెలిపారు. ఆయన మాట్లాడుతూ విమానాశ్రయ పునరుద్ధరణకు కావలసిన 253 ఎకరాల భూసేకరణకి 205 కోట్ల రూపాయలను విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి విమానాశ్రయ అభివృద్ధికి అనుమతులు ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసినారు. విమానాశ్రయ పునరుద్ధరణ వలన ఉత్తర తెలంగాణలో వరంగల్ ఒక కేంద్రంగా మారటమే కాకుండా ఈ ప్రాంతంలో టూరిజం ప్రాజెక్టులు ఐటి పరిశ్రమలు వ్యాపార సంస్థల ఏర్పాటుకి అవకాశం ఏర్పడుతుంది అలాగే టెక్స్ టైల్స్ పార్క్ అభివృద్ధికి దోహదపడుతుందనే అన్నారు. విమానాశ్రయ పునరుద్ధరణకి చొరవ చూపిన స్థానిక ప్రజా ప్రతినిధులు మంత్రి కొండా సురేఖ ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి నాగరాజుకి విమానాశ్రయ పునరుద్ధరణ కోసం ఉద్యమాలు చేసిన ఉద్యమకారులు ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ పుల్లూరి సుధాకర్ డాక్టర్ శేషు ఇతర ఉద్యమకారులకు కూడా ప్రజా వేదిక తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళులు



**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :** ఆగస్టు 1న ఎస్సీల వర్గీకరణ కనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో వర్గీకరణ పోరాటం విజయం సాధించిందని అది మాదిగ అమర వీరులకు అంకితమిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తెలిపారని ఎమ్మెస్పీ జాతీయ నేత మంద కుమార్ మాదిగ అన్నారు. ఈరోజు హనుమకొండ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెస్పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీల వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటంలో మాదిగ బిడ్డలు తమ ప్రాణాలు జాతి భవిష్యత్తు కోసం అర్పించారని ఆ అమరుల త్యాగాల ఫలితంగా నేడు వర్గీకరణ సాధిం చామని అన్నారు. ప్రాణ త్యాగం చేసిన అమరులను త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం మార్చి ఒకటి న మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుతామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మంత్రి దామోదర రాజనర్సింహా ఆధ్వర్యంలో జరిగిన మాదిగ అమర వీరుల సంస్మరణ ఎలా ఉందంటే సంపినోడే సంతాప సభ పెట్టినట్టున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు మాదిగ అమర వీరుల చావుకు కారణం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జాతీయ నేతలు వేల్పుల సూరన్న , బొడ్డు దయాకర్ మాదిగ జన్ను దినేష్ మాదిగ ,గద్దల సుకుమార్ మాదిగ ,ఎమ్ ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ , మంద రాజు మాదిగ , ఎంఈఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంద చిన్నరాజు మాదిగ ,ఎం వై ఎస్ జాతీయ నాయకులు పుట్ట బిక్షపతి మాదిగ, చాతల్ల శివ మాదిగ ,అక్కెనకుంట వెంకటస్వామి మాదిగ ,సుంచు రజిని కుమార్ మాదిగ , జరిపోతుల సారంగపాణి మాదిగ , రాజారపు కిరణ్ మాదిగ కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో..

కాకతీయ యూనివర్సిటి మెయిన్ లైబ్రరీ వద్ద ఎంఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ అధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవన్ని జరుపుకొని ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ మాట్లాడుతూ " మాదిగ అమరుల త్యాగాలను జాతి ఎన్నడూ మర్చిపపోదు అని, వర్గీకరణ చట్టాన్ని సాధించి వారికి ఘన నివాళులు అర్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో కేయు ఇన్చార్జి వడ్డేపల్లి మధుకర్ మాదిగ వంగాల సుధాకర్ మాదిగ రాణా ప్రతాప్ మాదిగ అడ్డూరి గణేష్ మాదిగ స్వేరో స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టెడ కుమార్ మాదిగ రీసెర్చ్ స్కాలర్ మాదాసి రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.


### కుత్బుల్లాపూర్‌లో..

**కుత్బుల్లాపూర్ మార్చి 1(న్యూస్ 10):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చింతల్ మున్సిపల్ సర్కిల్‌లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ అధ్యక్షతన మాదిగ అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మాట్లాడుతూ అమరవీరుల ప్రాణ త్యాగాలు వృధా కాలేవని వర్గీకరణ సాధించుకున్నామని అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఏ బి సి డి గా వర్గీకరణ అమలు చేయాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమం మండలాల వారిగా జిల్లాల వారీగా సన్నద్ధం అవుతున్నామని తెలియజేశారు. జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ దళిత సంఘాల చైర్మన్ బూదాల విజయభాస్కర్ మాదిగ, అబ్రహం మాదిగ, యువసేన ఇసురం రమేష్, మట్ట నర్సింలు మాల, మాదిగ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎన్ సలోని, ఆటో బలరాం మాదిగ,కె కురుమయ్య, భూమయ్య, సాగర్ మాదిగ, విజయ్ కుమార్ మాదిగ జర్నలిస్టు ఫోరం నాయకులు లాలయ్య మాదిగ, సీనియర్ జర్నలిస్ట్ సురేందర్ మాదిగ,డప్పు రామస్వామి మాదిగ, తొండ వెంకట్ మాదిగ, గణేష్ మాదిగ, ఎర్రోల్ల కృష్ణ మాదిగ, నరేష్ మాదిగ, ముత్యపాక శ్రీశైలం మాదిగ తదితరులు పాల్గొన్నారు.





## కార్పొరేట్ కళాశాలల ముందస్తు అడ్మిషన్లపై చర్యలు తీసుకోవాలి



**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :** హనుమకొండ జిల్లా కేంద్రంలో నారాయణ, శ్రీ చైతన్య ఇతర కార్పొరేట్ కళాశాలలు రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా శాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ కళాశాలకు సంబంధించిన పిఆర్వోలతో ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నాయని. వార్షిక పరీక్షలు పూర్తికాకముందే తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చి విద్యార్థుల్ని అడ్మిషన్ల కోసం బలవంత పెడుతున్నాయని. ఈ వ్యవహారాన్ని అరికట్టాలని, నిబంధనలను పాటించకుండా వ్యవహరిస్తున్న కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతు ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం జిల్లా విద్యాధికారి ఆఫీస్ సిబ్బంది వికాస్‌కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో కార్పొరేట్ కళాశాల దోపిడీ రోజురోజుకు పెరిగిపోతుందన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. అదేవిధంగా కార్పొరేట్ శ్రీ చైతన్య, నారాయణ కళాశాలలో ఫీజులకు అడ్డుకట్ట వేయాలని తెలిపారు. లేనిచో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, జిల్లా సమితి సభ్యులు శ్రీపతి వినయ్ , రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**వర్ధన్నపేట తెలంగాణ ముచ్చట్లు :** వర్ధన్నపేట మండలం ల్యాబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.బాలకిషన్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని, సమాజ నిర్మాతలని, దేశానికి భావిభారత పౌరులను అందించడంలో ఉపాధ్యాయుని పాత్ర ప్రముఖమైనదని తెలియజేశారు ప్రధానోపాధ్యాయురాలుగా సంఘ జయశ్రీ , డీఈవోగా అబ్బోజు రుత్విక్ మిగతా విద్యార్థులు వివిధ సబ్జెక్ట్ బోధకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అబ్బోజు సునీత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**వరంగల్ తెలంగాణ ముచ్చట్లు :** అప్పుల బాధతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన రైతు అరికాంతపు రాజు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోషన్ కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం రాజు మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు రాజు కుటుంబ సభ్యులతో కలిసి నాగుర్ల విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయ పంటలకు పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక రైతు రాజు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఆయన కుటుంబాన్ని పాలకులు ఆదుకున్న పాపాన పోకపోవడం దురదృష్టకరమన్నారు. ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఓట్లు వేసి గెలిపిస్తే హామీల పేరుతో పబ్బం గడుపుతూ ప్రజలకు శఠగోపం పెడుతున్నారని విమర్శించారు. పంట పొలాలకు సాగునీరు అందక, మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేక ఎంతోమంది రైతులు పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు తీర్చలేమనే బెంగతో పురుగుల మందు తాగుతూ, వ్యవసాయ భూముల వద్దనే ఉరివేసుకొని ఆత్మహత్యలకు పాల్పడుతూ పిట్టల్లా రాలుతున్న ఆ కుటుంబాలను ఆదుకోవడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఫైర్ అయ్యారు. రైతుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన అన్ని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్సీ కాలనీలో ఇటీవల చనిపోయిన బండారి భీమయ్య కుటుంబాన్ని నాగుర్ల పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ కొడారి రమేష్ యాదవ్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షులు చదువు అన్నారెడ్డి , బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు గుడిమల్ల రమేష్, ప్రధాన కార్యదర్శి ఎరబాటి మహేందర్, ఉపాధ్యక్షులు రంపీస రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు బొల్లెని రవికుమార్, బండారి బిక్షపతి, పడిదల జగ్గారావు, మోడే రాజు, వనం రాజయ్య, అరికాంతపు అన్నారెడ్డి, దేవునూరి కుమార్ పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ఆర్‌సీ మండల అధ్యక్షుడిగా అభిలాష్



**హసన్‌పర్తి, తెలంగాణ ముచ్చట్లు :** జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్, రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం జాతీయ మానవ హక్కుల కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ సునీల్ కుమార్, ఉపాధ్యక్షులు గంగుల అశోక్ ఆధ్వర్యంలో శనివారం హన్మకొండలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి మండలం అధ్యక్షులుగా చవోటి అభిలాష్‌ను నియమించారు. అనంతరం నూతనంగా ఎన్నికైనా అభిలాష్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్‌హెచ్ఆర్‌సి సంస్థలో సభ్యుడిగా సంస్థ నిబంధ నలకు అనుగుణంగా పనిచేస్తానని, పేద ప్రజల తరఫున చట్టపరమైన ప్రక్రియలో కృషి చేస్తానని అన్నారు.

## కాలనీల సమస్యలు పరిష్కరించాలి



**కుత్బుల్లాపూర్, తెలంగాణ ముచ్చట్లు** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ప్రగతి నగర్ పరిధిలోని శిల్ప పారడైస్ కల్చర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు పలు కాలనీ అభివృద్ధి కొరకు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని కలిసి సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. వినతులు స్వీకరించిన ఆయన వాటి పరిష్కారం కోసం, ఆయా కాలనీల అభివృద్ధి కోసం పై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకలకు ఏర్పాట్లు చేయండి: కలెక్టర్



**భూపాలపల్లి, తెలంగాణ ముచ్చట్లు:** రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మార్చి 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న రంజాన్ మాసం ఏర్పాట్లుపై శనివారం ఐడిఓసి కార్యాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, మున్సిపల్, విద్యుత్, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మసీదుల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. సురక్షిత మంచినీటిని సరఫరా చేయాలని తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని విద్యుత్తు అధికారులకు సూచించారు. ఏదేని విద్యుత్తు సమస్య వచ్చినా తక్షణమే స్పందించేందుకు మసీదు పెద్దలకు ఆ ప్రాంతం యొక్క లైన్ మెన్ ఫోన్ నెంబర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. భూపాల పల్లి, కాటారం, మహాదేవ పూర్ మండలాల్లో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రార్థనా మందిరాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు ఉండాలని తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస ప్రార్థనలు చేస్తారని వారికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా రంజాన్ పండుగను ప్రజలందరూ జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు తెలియజేసిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మైనార్టీ సంక్షేమ అధికారి శైలజ, డిఎస్పి సంపత్ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, డిపిఓ నారాయణ రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


# రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. వరంగల్ , అబ్బనీ కుంటలో తెలంగాణ రైతు సంఘం కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం సంఘ ఉపాధ్యక్షులు ఊరటి అంశాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీని చేస్తామని, రైతుబంధు ఎకరానికి 15 వేల రూపాయలు ఇస్తామని మాట ఇచ్చి ఓట్లు వేయించుకొని ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచిన ఈరోజు వరకు పూర్తిస్థాయిలో రైతులకు అందించలేదు. దీనివలన రైతులు పెట్టుబడి సహాయం కొరకు ఎదురు చూడడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి తక్షణమే రైతుబంధు, రుణమాపి చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో మిర్చి పండించిన రైతులకు 11500 ప్రకటించడం జరిగింది. కానీ మిర్చి రైతులు ఎకరాకు లక్ష పైకి పెట్టుబడి పెట్టి పండిస్తే కొన్నిచోట్ల విత్తనాల నకిలీ, పంటకు తెగులుచోకి దిగుబడి ఎకరాకి ఐదు ఆరు, క్వింటాళ్లు మాత్రమే పండుతుంది .ఇటువంటి సమయంలో పెట్టుబడి కూడా రాలేని పరిస్థితిలో మిర్చి రైతులు అయోమయంగా ఉన్నారు.



కేంద్ర ప్రభుత్వం మిర్చి రైతులకు మద్దతు ధర 25 వేల చొప్పున ఇచ్చి కొనుగోలు చేసి రైతాంగ ఆత్మహత్యలు నివారించాలన్నారు. ఈ సమావేశంలో సంఘ ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా మార్చి 5 నుండి 13 వరకు రాష్ట్రవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని దీనికి అన్ని సంఘాలు అన్ని వర్గాల ప్రజలు సహకరించి కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల బుచ్చిరెడ్డి, మోకిడి పేరయ్య, జెండా అంబయ్య, నల్ల విజేందర్, జంగ జనార్ధన్ రెడ్డి, రేముడాల దామోదర్ రెడ్డి, సిరుల రవీందర్, తిప్పారపు రాజు, సోమిడి సాంబయ్య, బొల్లు ఎల్లయ్య, గూగులోతు లచ్చులు, సముద్రాల రాజమౌళి, బరుపాటి రవీందర్, పాల్గొన్నారు.

# మామునూరు ఎయిర్‌పోర్ట్ వరంగల్ ప్రజలకు 'మోదీ' గిఫ్ట్: బీజేపీ



**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :** వరంగల్ మామూనూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి 450 కోట్లు ఇచ్చిన ప్రధాని మోదీ చిత్రపటానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ బిజెపి రాష్ట్ర, ఉమ్మడి జిల్లా నాయకులతో కలిసి పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఆయన మాట్లాడుతూ వరంగల్ ఒక ప్రధాన ప్రాంతీయ కేంద్రంగా మారడానికి అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ ప్రాజెక్ట్ వేగంగా ముందుకు సాగేలా చూసుకోవడానికి, వాణిజ్యం, పర్యాటకం మరియు స్థానిక ఉపాధికి కొత్త అవకాశాలను తీసుకురావడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని అన్నారు. వరంగల్ విమానాశ్రయం నిర్వహణ తెలంగాణకు గేమ్-ఛేంజర్‌గా ఉంటుందని, ప్రాంతీయ అభివృద్ధి, పర్యాటకం మరియు వాణిజ్య అవకాశాలను పెంపొందిస్తుందని, రాష్ట్రనికి కీలకమైన మైలురాయిని సూచిస్తుందని అన్నారు. మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం, మామూనూరు ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారని, మామునూరు ఎయిర్పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి. మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. ఇప్పటికే ఎయిర్పోర్టు పరిధిలో 696 ఎకరాల భూమి ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్స్ట్రుమెంట్ ఇన్స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ వెల్లడించింది. నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ సమయంలో కీలక సేవలందించాయి. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ 'రెక్కలు' రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్ క్రాఫ్టు నడుస్తున్న ఈ విమానాశ్రయం నుంచి మళ్లీ విమానం ఎగరనుందని తెలిపారు. హైదరాబాదుతో పాటు వరంగల్ నగరాన్ని కూడా ఉన్నత శ్రేణి నగరంగా తీర్చిదిద్దడం కోసం కేంద్ర ప్రభుత్వం విస్తృతంగా కృషి చేస్తుందన్నారు.

# బడ్జెట్‌లో ఒక్కో యూనివర్సిటీకి రూ.1000 కోట్లు కేటాయించాలి: పీడీఎస్‌యూ

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల నిర్వహణ అభివృద్ధికి, నాణ్యమైన పరిశోధనలకు ఒక్కొక్క యూనివర్సిటీకి రాష్ట్ర బడ్జెట్‌లో 1000 కోట్ల రూపాయల చొప్పున నిధులు కేటాయించాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం కాకతీయ విశ్వవిద్యాలయం గెస్ట్ హౌస్‌లో జనరల్ బాడీ సమావేశం బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి సరిపడ నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ఫలితంగా యూనివర్సిటీలు పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో 2012 సంవత్సరం నుండి నేటి వరకు విశ్వవిద్యాలయాల్లో బోధన, బోధనేతర పోస్టులు రెగ్యులర్ ప్రతిపాదికన భర్తీ చేయకపోవడంతో అరకొర చదువులతో విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరం కావాల్సి వస్తుందన్నారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం యుజిసి నూతనముసాయిదా-2025 పేరిట వివిధ రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల మనుగడను, స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే చర్యలకు ఒడిగడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనిఎస్సీ ,ఎస్టీ, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్స్ లో మాదిరిగా అడ్మిషన్ పొందిన యూనివర్సిటీ విద్యార్థులందరికి ఉచిత మెస్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు అలవాల నరేష్ పాల్గొని ప్రసంగించారు.అనంతరం పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. లిఅధ్యక్షులుగాలి బి.బాలకృష్ణ, లిప్రధాన కార్యదర్శిగాలి వి.కావ్య, లిఉపాధ్యక్షులుగాలి గణేష్ ,వంశీ, లిసహాయ కార్యదర్శిగాలి యాదగిరి, నాగరాజు, శ్రీ చందన, కోశాధికారిగా సంగీత, లిసభ్యులుగాలి లోకేష్, ఫనింద్ర, శ్రీకాంత్, సాధన ,శ్రీజ, సాత్విక, ఉమేష్ సౌమ్య, మౌనిక, చారి, స్వాతి, శివకుమార్, రాహుల్, పెరియార్, భాను, హరికృష్ణ, మల్లేష్, పృధ్విరాజ్,అక్షయ్ లను ఎన్నుకున్నారు.

# రాజలింగమూర్తి హత్య కేసులో ఏ 9 నిందితుడు అరెస్టు

## భూపాలపల్లి పట్టణ సీఐ నరేష్ కుమార్

**భూపాలపల్లి, తెలంగాణ ముచ్చట్లు**
భూపాలపల్లి పట్టణంలో జరిగిన రాజలింగమూర్తి హత్య కేసు లోనీ ఏ9 పుల్ల నరేష్ అరెస్టు మరియు రిమాం డ్‌కి తరలించినట్లు భూపాలపల్లి పట్టణ సీఐ నరేష్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గత నెల 19.02.25వ రోజున జరి గిన నాగవెల్లి రాజలింగమూర్తి హత్య కేసులో నిందితుడుగా ఉన్న పుల్ల నరేష్ తండ్రి సదయ్య నీ అరెస్టు చేసి ఈరోజు రిమాండ్ కి పంపామ న్నారు. అలాగే మిగిలిన నిందితులను కూడా అతి త్వరలో పట్టుకొని రిమాండ్‌కి తరలిస్తామని తెలిపారు.

# నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తా: ఎంపీ ఈటల




**కూకట్‌పల్లి, తెలంగాణ ముచ్చట్లు :** సేవాభారత్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని మల్కా జ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ప్రారం భించారు. కూకట్పల్లి జేఎన్టీయూలో నిర్వహించిన మేళాకు అపూర్వ స్పందన వచ్చింది. జాబ్ మేళాలో ఒక్కో అభ్యర్థికి ఆరు కంపెనీలకు అటెండ్ అయ్యే అవకాశం అందిస్తున్నామనీ నిర్వహకులు వివరించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ..ప్రమంచంలో అత్యధికంగా మాన్ పవర్ కలిగిన దేశం మనది. యూరోపియన్ దేశాలు, చైనా కంటే మనదగ్గర యువ శక్తి ఎక్కువ. నిరుద్యోగసమస్య పరిస్కారం కోసం మోదీ బడ్జెట్‌లో నాలుగు లక్షల కోట్లు పెట్టారు. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా కార్యక్రమాలు తీసుకు వచ్చారు. ఉద్యోగకల్పన, యువత సొంత కాళ్లమీద నిలబడ డానికి అనేక ప్రోత్సా హకాలు అందిస్తున్నారు. సేవ భారత్ ఆధ్వర్యంలో 20 వేల మంది పిల్లలకు ఉద్యోగ కల్పనకోసం 160 కంపెనీలను పిలిపించి మెగా జాబ్ మేళా నిర్వహి స్తున్నారని అన్నారు. వీరు ఎవరికీ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు, మధ్య వర్తులు లేరు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ కూడా పెడుతున్నాం. మల్కాజ్గిరి పార్లమెంట్ పరిదిలో ప్రతి ఇంటిని సర్వే చేసుకొని.. నిరుద్యోగుల సమగ్ర నివేదిక తయారుచేసుకొని.. మూడు సంవత్సరాల యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నాం. మల్కాజ్గిరి పార్లమెంట్, హుజూరాబాద్, గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిరుద్యోగులు లేకుండా చేస్తాం. కంపెనీలు పిల్లల్లకు మంచి శిక్షణ ఇవ్వాలని కోరారు.

# వడ్డేపల్లి మోహన్‌కు విద్యార్థి నాయకుల సన్మానం



**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** ఇటీవల మహాత్మా జ్యోతిరావు పూలే హాస్టల్‌కి జాయింట్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మానవీయ శాస్త్ర విభాగం పార్ట్ టైం లెక్చరర్ డాక్టర్ వడ్డేపల్లి మోహన్‌ని హాస్టల్లో కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు, డాక్టర్ వడ్డేపల్లి మధు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కాకతీయ యూనివర్సిటీ ఇన్చార్జి, భారతీయ రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్, భారతీయ రాష్ట్ర సమితి కాకతీయ యూనివర్సిటీ ఇన్చార్జి జట్టి రాజేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు మట్టేడ కుమార్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి, కుర్సా బాధ్యులు మాదాసి రమేష్, స్వేరో కాకతీయ యూనివర్సిటీ ప్రెసిడెంట్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి




**భద్రాద్రి ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జానంపేట ఉన్నత పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హెడ్మాస్టర్ విజయలక్ష్మి అన్నారు. శనివారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన పెద్దలు ముళ్లపూడి ప్రకాశం పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పరీక్ష సామాగ్రిని అందజేశారు. విద్యార్థులకు 2500 విలువచేసే పరీక్ష సామాన్లు కలిగిన కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్పీలు ముఖేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్టుకు కాకతీయుల పేరు పెట్టాలి




**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు :** మామునూరు విమానాశ్రయానికి కాకతీయుల పేరు పెట్టాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి కోరారు. ఆయన మాట్లాడుతూ డొమెస్టిక్ చేసి చేతులు దులుపుకోవడం కాదు అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా తెచ్చిన జీఎంఆర్ ఒప్పందమే ఇన్నాళ్ళ నిరీక్షణకు కారణం. ఇది కొత్తగా తెచ్చిన విమానాశ్రయం కాదు మూత పడేసి, పునరుద్ధరణ చేస్తున్న విమానాశ్రయం అన్నారు. ఇన్నేళ్ళు కాంగ్రెస్ పార్టీ వరంగల్ కు చేసిన పాపాన్ని అంతర్జాతీయ విమానాశ్రయం గా చేసి కడుక్కోవాలన్నారు. దశాబ్దాల నిరీక్షణ తర్వాత మామునూరు విమానాశ్రయం ముందుకు కదలడం శుభపరిణామం.స్వాతంత్ర్యం కంటే ముందే దేశంలోనే అతిపెద్ద విమానాశ్రయం మామునూరు విమానాశ్రయం అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రతిపాదనలు పంపగా కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది.రెండు ప్రభుత్వాలు పునరుద్ధరణ కోసం పని చేశాయి. కానీ, పనులు అనుకున్న స్థాయిలో ముందుకు పడలేదన్నారు. ఈ ప్రాంతాన్ని 400 ఏళ్లు పాలించి, ప్రజలపై చెరగని ముద్ర వేసిన కాకతీయులు ఈ ప్రాంతానికి గర్వకారణం. కాబట్టి, కాకతీయుల పేరు పెట్టడం సముచితం అన్నారు.

# అసెంబ్లీలో విపక్ష నేత హోదా మాకు ఇవ్వాలి

**ముంబై, తెలంగాణ ముచ్చట్లు :** మహారాష్ట్ర శాసనసభలోతమ పార్టీకి విపక్ష నేత హోదా ఇవ్వాలని శివసేన నేత సంజయ్ రౌత్ డిమాండ్ చేసారు. మహారాష్ట్ర బడ్జెట్ సమావేశాలు మార్చి 3 నుంచి 26 వరకూ జరుగనున్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, అసెంబ్లీలో 10 శాతం సీట్లు లేకున్నా కూడా గతంలో విపక్ష పార్టీలకు అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా లభించిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. 288 మంది సభ్యుల అసెంబ్లీలో విపక్షాల బలం సుమారు 50 వరకూ ఉన్నట్టు ఆయన తెలిపారు. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఇవ్వాలన్న తమ విజ్ఞప్తికి స్పీకర్ ఆమోదం తెలుపుతారని ఆశిస్తున్నట్టు చెప్పారు.మహారాష్ట్ర అసెంబ్లీలో శివసేన (యూబీటీ)కి 20 మంది ఎమ్మెల్యేలు ఉండగా, కాంగ్రెస్‌కు 16 మంది ఎమ్మెల్యేలు, శరద్‌పవార్ సారథ్యంలోని ఎన్‌సీపీకి 10 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. కాగా, అసెంబ్లీలో ప్రతిపక్ష హోదాను శివసేన (యూబీటీ) కోరితే, శాసనమండలిలో ప్రతిపక్ష హోదాను తాము కోరనున్నట్టు కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. ప్రస్తుతం శాసన మండలిలో శివసేన (యూబీటీ)నేత అంబదాస్ దాన్వే విపక్ష నేతగా ఉన్నప్పటికీ, ఎమ్మెల్సీగా ఆయన పదవీ కాలం 2024 ఆగస్టుతో ముగిసింది.ప్రయాగ్‌రాజ్‌లో ఇటీవల ముగిసిన మహాకుంభమేళాకు పార్టీ నేతలు దూరంగా ఉండటంపై మీడియా అడిగిన ప్రశ్నకు సంజయ్ రౌత్ స్పందిస్తూ, తాము ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను ఉదాహరణగా తీసుకున్నట్టు చెప్పారు. "మహాకుంభ్‌కు మోహన్ భగవత్ హాజరయినట్టు నేను చూడలేదు. మేము ఆయన కోసం వేచిచూశాం. అయితే ఆర్ఎస్ఎస్ సీనియర్ నేతలెవరూ అక్కడ మాకు కనిపించలేదు" అని సంజయ్ రౌత్ సమాధానమిచ్చారు.

### కాంగ్రెస్ పార్టీ తీరుపై ఆ పార్టీ
## ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి

● మొదటిపేజీ తరువాయి

కోసం రాజీనామా చేసి వేరే సామాజిక వర్గం అభ్యర్థిని గెలిపించడానికి తాను రెడీగా ఉన్నానని అన్నారు. రానున్న గ్రేటర్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునైనా గ్రేటర్ పరిధిలోని నేతలకు మంత్రి పదవి ఇవ్వాలని చెప్పారు. పార్టీలోకి కొత్తగా వచ్చిన వాళ్లకు గౌరవం ఇవ్వాలేగానీ, వెంటనే పదవులు ఇవ్వొద్దని సూచించారు.పార్టీ కోసం ఆది నుంచి పనిచేసిన వాళ్లను పక్కన పెడితే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని అన్నారు. కనీసం పదేళ్లు కష్టపడిన వారికి పదవులు ఇవ్వాలని సూచించారు. పార్టీ లైన్ దాటకూడదు కాబట్టి ఇంతకంటే ఇంకా ఎక్కువ మాట్లాడలేక పోతున్నానని ఆయన వ్యాఖ్యానించారు.

### నెల రోజుల పాటు కాచిగూడ-
## నిజామాబాద్ డెమూ రైళ్లు రద్దు

● మొదటిపేజీ తరువాయి

శనివారం విజయవాడ నుంచి లింగంపల్లి వచ్చే (12795) ఎక్స్‌ప్రెస్‌లో ఆదివారం లింగంపల్లి నుంచి విజయవాడ వెళ్లే (12796) ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికులకు అదనపు ఏసీ చైర్‌కార్ 15రోజుల పాటు అందుబాటులో ఉంటుందని సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు.

### బీఆర్ఎస్ శ్రేణులపై కాంగ్రెస్
## గూండాల దాడి దుర్మార్గం

● మొదటిపేజీ తరువాయి

ఇలాంటి దాడులు గర్హనీయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరుల దాడులు పెరిగిపోతున్నా పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రచారం చేసుకునే హక్కు ప్రతిపార్టీకి ఉంటుంది. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడం ప్రతిపక్షాల కర్తవ్యం. బీఆర్ఎస్ ఈ పనులు చేస్తుంటే కాంగ్రెస్‌కు జీర్ణం కావడం లేదు. తమ వైఫల్యాలు ప్రజలకు తెలిస్తాయని భయపడుతూ దాడులుకు పాల్పడుతున్నది. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ. ఇలాంటి ఎన్నో అణచివేతలను ఎదుర్కొని నిలిచింది. దాడులకు, కేసులకు మా కార్యకర్తలు భయపడరు. బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుంది. పోలీసులు నిందితులపై కఠిన చర్యలు తీసుకుని తమ కర్తవ్యం నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాను అని హరీశ్‌రావు తెలిపారు.

### నడ్డా వారసుడి కోసం
## రంగం సిద్ధం..?

● మొదటిపేజీ తరువాయి

పార్టీతో పాటు దేశ రాజకీయ వర్గాలన్ని ఎదురుచూస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్చి 15 లోపు బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. బీజేపీ అధ్యక్షుడి ఎన్నికకు, 50 శాతం రాష్ట్రాలలో సంస్థాగత ఎన్నికలు తప్పనిసరి. దానికి ముందు, బూత్, మండల్, జిల్లా స్థాయిలకు ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుతం 36 రాష్ట్రాలలో 12 రాష్ట్రాలలో మాత్రమే ఎన్నికలు పూర్తయ్యాయి. కాబట్టి కనీసం ఆరు రాష్ట్రాలలో యూనిట్ చీఫ్‌ల ఎన్నికలు అవసరం.వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తమిళనాడు, బెంగాల్, ఉత్తరప్రదేశ్, అస్సాంచ, గుజరాత్ రాష్ట్రాలలో బీజేపీ ఈ ప్రక్రియను వేగవంతం చేస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఎటువంటి మార్పు ఉండదు. అత్యున్నత పదవికి ప్రతిపాదిత పేర్లను సమర్పించాలని రాష్ట్ర ఇన్‌చార్జ్‌లను ఇప్పటికే పార్టీ అధిష్టానం కోరింది. ప్రస్తుతానికైతే ఏ ఒక్కరి పేరు కూడా బీజేపీ జాతీయ అధ్యక్షుడి రేసులో వినిపించడం లేదు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నియమించబడాలంటే.. కచ్చితంగా ఆ వ్యక్తికి ఆర్ఎస్ఎస్ ఆమోదం ఉండాల్సిందే. బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావజాలం గురించి తెలిసి, ఆ సిద్ధాంతాన్ని నమ్మి, పాటించే వ్యక్తికే బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి దక్కనుంది.2019లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జేపీ నడ్డా పార్టీ బాధ్యతలను స్వీకరించారు. జనవరి 2020లో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన కంటే ముందు ప్రస్తుత కేంద్ర హోంమంత్రి అమిత్ షా బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న విషయం తెలిసిందే. ఆయన నుంచి నడ్డా ఆ బాధ్యతలు స్వీకరించారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా నడ్డా పదవీకాలాన్ని జూన్ 2024 వరకు పొడిగించారు. ఆ తర్వాత ఆయన ప్రభుత్వంలోకి ప్రవేశించడంతో, పార్టీ ఆయన తర్వాత ఎన్నికయ్యే అభ్యర్థుల కోసం చూస్తోంది. కానీ ఈ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. పార్టీలోని అగ్రనేతలు ఈ అంశంపై ఏకాభిప్రాయం సాధించాలని ఆశిస్తున్నారు. మరి చూడాలి ఎంతో పవర్ ఫుల్ పొజిషన్‌గా భావిస్తున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎవరు వస్తారో. బీజేపీ జాతీయ అధ్యక్ష రేసులో పలువురి పేర్లు ఉన్నాయి. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాజస్థాన్ మాజీ సీఎం వసుంధర రాజే, పార్టీ జనరల్ సెకెటరీ సునీల్ బన్సల్, అగ్రనేతలు ధర్మేంద్ర ప్రధాన్, భూపేందర్ యాదవ్, వినోద్ తావ్డే వంటి ప్రముఖులు ఉన్నారు. అయితే, అధికారిక ప్రకటన వచ్చే వరకు ఎవరనేది నిర్ధారణ కాదు.

### పురాతన సనాతన ధర్మమే
## లోకానికి రక్ష

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

హిందూ ధర్మ రక్షణ మనందరి కర్తవ్యం. పురాతన సనాతన ధర్మమే లోకానికి రక్ష' అని ద్వారక శారద పీఠాధీపతి శ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య స్వామి సదానంద్ సరస్వత్ జీ అన్నారు. స్వామిజీ హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 49లోని 'విజయక్రాంతి', 'మెట్రో ఇండియా' దినపత్రికల చైర్మన్, ఎండీ చిలప్పగారి లక్ష్మీరాజం, విజయ దంపతుల నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా చిలప్పగారి లక్ష్మీరాజం, విజయ దంపతులు, డైరెక్టర్ సౌమ్య, కుటుంబ సభ్యులు స్వామిజీకీ పాదుకా పూజ నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేక పూజలు చేశారు. ప్రయాగ్రాజ్ కుంభమేళా గంగానది కోట్లాది మందిని ఒక చోట చేర్చిందన్నారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ.. సనాతన ధర్మం శాశ్వతమైందని, వేదాలే అందుకు నిదర్శనమని కొనియాడారు. వేదాలు చదివి హిందూ ధర్మాన్ని తెలుసుకోవచ్చన్నారు. సనాతన ధర్మ వైదిక ధర్మమని, అనుసరణీయమన్నారు. మన సంస్కృతిలో అనాదిగా గురు సంప్రదాయం ఉందన్నారు. నేటికాలంలో కొందరు దుష్టులు హిందూ మతాన్ని నాశనం చేసేందుకు చూస్తున్నారన్నారు.

# కృష్ణమ్మ చుట్టూ రాజకీయాలు..!

**హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు :**



కృష్ణా నదిలో నీళ్లు తక్కువ, దానిమీద కట్టిన ప్రాజెక్టులు ఎక్కువ. గోదావరి నదిలో నీళ్లు ఎక్కువ.. ప్రాజెక్టులు తక్కువ. అందుకే జల వివాదాలూ తక్కువే. గోదావరి విషయంలో తెలంగాణకు ఆంధ్రప్రదేశ్‌తో పెద్దగా నీళ్ల పంచాయతీ లేనే లేదు. కానీ.. కృష్ణానదితోనే వచ్చింది గొడవంతా. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కల్పించుకున్నా.. కృష్ణవేణి చెంత రాజకీయ మంటలు మాత్రం చల్లారలేదు. నీటి జాడ లేక బావులన్నీ ఎండమావులౌతుంటే బతుకులన్నీ ఎండిపోతుంటే.. వేసవి సీజన్ ముంచుకొచ్చి నడినెత్తిన కూర్చుంటానంటుంటే.. సాగు-తాగు నీళ్ల అవసరాలు గుర్తుకొచ్చి నదీజలాల వాటాలపై సీరియస్‌గా దృష్టి పెట్టాయి రెండు తెలుగు ప్రభుత్వాలు.రెండురాష్ట్రాల మీదుగా సాగుతున్న కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్ల వాటాలు తేలక.. తెలుగురాష్ట్రాల మధ్య నిప్పులు కురుస్తూనే ఉన్నాయి. వివాదాల పరిష్కారం కోసం కెఆర్ఎంబీ, జీఆర్ఎంబీ పేర్లతో మేనేజ్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేసినా.. అవన్నీ ఉన్నా లేనట్టు.. ఉత్సవ విగ్రహాలుగానే మిగిలిపోతున్నాయి. ఎవరి రాష్ట్ర ప్రయోజనాలను వాళ్లు ఏకరూవు పెట్టుకుంటూ.. వాళ్ల వాళ్ల రాష్ట్రాల్లో ఓటు బ్యాంకులు సడలిపోకుండా అతి జాగ్రత్తపడుతూ.. చివరాఖరికి సమస్యను సమస్యగానే ఉంచేశారు. తెలంగాణ గడ్డ మీద నీటి కటకట తీవ్రస్థాయిలో ఉంది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకున్నారు. సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా అనేక జిల్లాల్లో తాగునీటి అవసరాలు తీరనేలేదు. దీంతో సహజంగానే కృష్ణా నదీజలాల విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పుడే కాదు.. ఖరీఫ్, రబీ సీజన్లు మొదలయ్యే వేసవికాలం వస్తుందంటే చాలు ఏటా ఇవే టెన్షన్లు. కెఆర్ఎంబీ దగ్గర పంచాయతీలతో రెండు రాష్ట్రాల మధ్య అగాధం పెరుగుతూనే ఉంది.. ఎందుకు? ఒక్కో 'వాటర్ ఇయర్'లో 66:34 నిష్పత్తితో 512-299 టీఎంసీల చొప్పున క్రిష్ణనీళ్లను ఏపీ-తెలంగాణ రాష్ట్రాలు పంచుకోవాలి. ఇదీ విభజన తర్వాత జనాభా ప్రాతిపదికన 2015లో కుదిరిన ఒప్పందం. కాకపోతే.. ఈ డీల్ మాకు ఓకే కాదంటూ తెలంగాణ రాష్ట్రం పేచీ పెడుతూ రావడంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది. అప్పట్లో ఒక్క సంవత్సరం కోసం రాసుకున్న తాత్కాలిక డీల్ అది.. నిజానికి 71:29 దామాషాలో నీటి వాటాలు కేటాయించాలని వాదిస్తోంది తెలంగాణ. కనీసం ఫిఫ్టీ-ఫిఫ్టీ నిష్పత్తిలో క్రిష్ణమ్మ నీళ్లను పంచాల్సిందే అని మొండికేస్తోంది తెలంగాణ. ఇటీవల నెలరోజుల గ్యాప్‌లో నాలుగుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి సంప్రదింపులు జరిపినా.. పంపకాల సమస్య కొలిక్కిరాలేదు. పైగా.. కొత్త సమస్యలు ఎదురవ్వడంతో మీరూ మీరూ కూర్చుని మాట్లాడుకోండి.. న్యాయబద్ధంగా వాటాలు పంచుకోండి అంటూ చేతులెత్తేసింది. నీటివాటాలే కాదు.. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల భద్రత.. ఏపీలో ఏర్పాటు కాబోయే కార్యాలయం.. ఇలా వేటికవే ఎడతెగని సమస్యలు. అఖిలపక్షం వేసుకుందాం.. ఢిల్లీకి బండి కట్టుకుందాం.. కేఆర్ఎంబీతో కొట్లాడదాం.. అవసరమైతే మోదీ ఇంటి దగ్గరే సిట్టింగేద్దాం.. అని అపోజిషన్ పార్టీ ఎక్కితొక్కేసుంటే ఉక్కిరిబిక్కిరవుతోంది రేవంత్ సర్కార్. అటు.. ఏపీ చాటుమాటుగా లెక్కకు మించి నీళ్లను వాడుకుంటోందనేది తెలంగాణ మోపుతున్న మరో అభియోగం. చంద్రబాబు ప్రభుత్వం నీళ్లను తరలించుకుపోతుంటే రేవంత్‌రెడ్డి ఫిడేల్ వాయిస్తున్నారంటూ సెటైర్ల తాకిడిని పెంచింది గులాబీ దండు.కృష్ణానదిలో నీళ్ల వాడకం లెక్క పక్కాగా తేలాలంటే టెలిమెట్రీ పరికరాలు అమర్చాలన్న డిమాండ్లు కూడా వినిపించాయి.

అయినా.. తమ వాదనలను కేఆర్ఎంబీ పెడచెవిన పెడుతోందని.. ఏపీకి వత్తాసు పలుకుతోందని, పైనుంచి కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని తెలంగాణ సర్కార్ ఆరోపిస్తోంది. ఈ విధంగా బీజేపీ కూడా కార్నర్ అవుతోంది. కానీ.. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి నాటకాలా డుతున్నాయని, క్రిష్ణమ్మ నీళ్లను అప్పనంగా ఏపీకి సమర్పించారని రివర్స్‌లో కొడుతోంది కమలం పార్టీ. మీ రాజకీయాల్లోకి మమ్మల్ని లాగొద్దు మేస్టారూ.. అంటూ వ్యూహాత్మక మౌనం పాటిస్తోంది ఏపీ సర్కార్.రెండు రాష్ట్రాల మధ్య ఇలా నీళ్ల లొల్లి పీక్స్‌కి చేరుకున్నా.. కృష్ణా రివర్ బోర్డు పెద్దలు దిక్కులు చూస్తున్నారు. ప్రతి 15 రోజులకొకసారి సమావేశమై నీటి వినియోగాన్ని సమీక్షించుకుందామంటూ.. వీళ్లను దేవుడే కాపాడాలి.. అని సణుక్కుంటూ.. ఇప్పటికింతే అని సమావేశాన్ని వాయిదా వేసి చక్కా వెళ్లిపోయారు ఛైర్మన్‌సారు. వీళ్లిద్దరి నీళ్ల కొట్లాటతో ఆయన తలబొప్పి కట్టడం ఇది పధ్నాలుగోసారనుకుంటా..!విభజన చట్టం ప్రకారం.. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నేతృత్వంలో.. ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేసి.. దానికి కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అని పేరు పెట్టి.. మార్గదర్శకాలు రాసిచ్చి కూర్చుని మాట్లాడుకోండయ్యా అంటే.. ఇక్కడ ఎవరికి వారే యమునా తీరే. దీంతో.. ఏ ఏటికాయేడు కృష్ణానదీ జలాల పంపకం సంక్లిష్టంగానే మారుతూనే ఉంది. దశాబ్దం గడిచినా.. ముఖ్యమంత్రులు మారినా చిక్కుముళ్లు వీడింది లేదు.తెలుగు రాష్ట్రం రెండుగా విడిపోయిందే నీళ్లు నిధులు నియామకాల కాన్సెప్ట్ మీద. ఇందులో మొదటిది నీళ్లు. విభజన జరిగితే నీటి యుద్ధాలు ఖాయమని, మనతో మనమే కొట్లాడుకుంటామని అప్పట్లో అసెంబ్లీ వేదికగా సీఎం హోదాలో కిరణ్‌కు మార్‌రెడ్డి ఇచ్చిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు.. ఏటా వేసవి సీజన్ రాగానే రెండు రాష్ట్ర ప్రభుత్వాల చెవుల్ని ఇప్పటికీ తూట్లు పొడుస్తున్నాయి.శ్రీశైలం, సాగర్ రిజర్వాయర్లపై పట్టు కోసం రెండు రాష్ట్రాలూ ఇప్పటికీ కయ్యిమాడుతూనే ఉన్నాయి. 2023 డిసెంబర్ ఫస్ట్‌వీక్‌లో సాగర్ డ్యామ్‌పై హైపర్ టెన్షన్ సీన్లు మర్చిపోదామన్నా మర్చిపోలేం. అట్నుంచి వెయ్యిమంది, ఇట్నుంచి వెయ్యమంది పోలీసుల్లే సుకుని.. ఇరిగేషన్ అధికారులు బాహాబాహీ తలబడ్డ యాక్షన్ సీక్వెన్స్ అది. నీళ్ల వాటా విషయంలో కేసీఆర్, చంద్రబాబు, జగన్, ఇప్పుడు రేవంత్.. ఒక్కోసారి వైఎస్‌ఆర్‌ని కూడా సీన్లోకి తీసుకొచ్చి కృష్ణా జలాల వివాదాన్ని జఠిలం చేస్తూనే ఉన్నాయి పొలిటికల్ పార్టీలు. ఎన్నికలొచ్చిన ప్రతీసారీ ఇదొక ప్రచారాస్త్రంగా కూడా మారుతోంది. రాయలసీమ ఎత్తిపోతలకు తెలంగాణ ససేమిరా అంటే.. పాలమూరు, దిండి ప్రాజెక్టుల మీద ఏపీ సర్కార్ చెయ్యడ్డం పెట్టడంతో.. గతంలో కూడా కేఆర్ఎంబీ మీటింగులు హీటెక్కాయి. ఏటా వేసవిలో నీటివాటాలపై జగన్, కేసీఆర్ ప్రభుత్వాధి నేతలుగా ఉన్నప్పుడూ రాజీ కుదిరింది లేదు, 2021లో కూడా కృష్ణా జలాల పంపకాలపై రెండు రాష్ట్రాల మధ్య లేఖల యుద్ధం జరిగింది. కృష్ణా జలాలను చెరి సగం పంచాలని తెలంగాణ, రెండో ట్రైబ్యునల్ ఆదేశాల మేరకే పంపకాలు జరగాలని ఏపీ.. గట్టిగా వాదించాయి. ఉమ్మడి ప్రాజెక్టుల్లో కూడా నీటి వాటాలు ప్రాజెక్టుల వారీగా జరగలేదని కేఆర్ఎంబీ దృష్టికి తీసుకెళ్లింది ఏపీ సర్కార్. శ్రీశైలం నుంచి చెన్నైకు, సాగర్ నుంచి హైదరాబాద్‌కు తాగునీటి కోసం మాత్రమే నీళ్లను తీసుకునేందుకు వెసులుబాటు ఉందని, మిగతాదంతా పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరింది ఏపీ. నాలుగేళ్లు గడిచినా.. తెలంగాణ కోరుతున్న ఫిఫ్టీ-ఫిఫ్టీ డిమాండ్ ముందుకు జరగడం లేదు.మహారాష్ట్రలో పుట్టి తూర్పు దిశగా పయనించి కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా ప్రవహించి బంగాళాఖాతంలో కలిసే కృష్ణానది.. నాలుగు రాష్ట్రాల నీటి అవసరాలకు ఆసరానిస్తోంది. ఆ మేరకు వివాదాలకూ తావిచ్చింది. 70 ఏళ్లకిందట 2060 టీఎంసీలున్న కృష్ణా జలాల పంపకం దగ్గర నాలుగు రాష్ట్రాల మధ్య లడాయి ముదిరింది. పరిష్కారం కోసం రెండు సార్లు ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేసింది కేంద్ర ప్రభుత్వం. ట్రిబ్యునళ్లను దాటి సుప్రీంకోర్టు దాకా వెళ్లింది కృష్ణా జలాల వివాదం. అది గతం.2014లో ఆంధ్రప్రదేశ్ విడిపోయి.. కొత్తగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జల జగడం 2.0 మొదలైంది. మా రాష్ట్రం సంగతేంటి అని తెలంగాణ నిలదియ్యడంతో.. కొత్తగా గైడ్‌లైన్స్ రాసుకోవాల్సి వచ్చింది. ప్రాజెక్టుల వారీగా రెండు రాష్ట్రాలకూ నీటి కేటాయింపులు జరగాలని, నీటి విడుదలకూ ప్రొటోకాల్స్ సిద్ధం చేయాలని, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా కేంద్ర జల వనరుల శాఖ మంత్రి ఛైర్మన్‌గా ఒక ఎపెక్స్ కమిటీని వేయాలని ప్రతిపాదించింది విభజన చట్టం.అప్పటి కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఛైర్మన్‌గా ఏర్పాటైన అపెక్స్ కమిటీ అపెక్స్ కమిటీ తొలి సమావేశం 2016లో జరిగింది. నాలుగేళ్ల తర్వాత రెండోసారి సమావేశమైంది. రెండురాష్ట్రాల నదీజలాల చాప్టర్‌లో అది కీలక పరిణామం.ఇలా కొన్ని బలమైన ప్రపోజల్స్ పెట్టారు ఏపీ సీఎం జగన్. వీటన్నిటికంటే ముఖ్యమైనది నీటి వాటాల పంపకం. 2015 జూన్‌లో జరిగిన ఒప్పందం ప్రకారమే నీటి పంపకాలు జరగాలి.. దీన్ని కృష్ణా బోర్డు అమలుచేయాలి.. అని గట్టిగా చెప్పారు జగన్. ఇటు.. తెలంగాణ వైఖరి కూడా అంతే కఠినంగా ఉంది. రాయలసీమ ఎత్తిపోతల, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుల్ని వెంటనే నిలిపెయ్యాలన్నది అప్పట్లో కేసీఆర్ పెట్టిన ప్రధాన డిమాండ్. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతను తమకే అప్పగించాలన్నది మరో మెలిక. కృష్ణా బోర్డు ఏపీకి మద్దతుగా, తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేస్తోందని ఆరోపించడం ద్వారా.. అప్పట్లోనే కయ్యానికి సై అన్నారు కేసీఆర్.కృష్ణా, గోదారి జలాల విషయంలో రెండు రాష్ట్రాలదీ చెరో దారి. ముఖ్యంగా నీటి పంపిణీ మీద కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీలకు పూర్తి అధికారం ఉంటుందని, బోర్డుల అనుమతి లేకుండా ఎవ్వరూ ఏమీ చెయ్యొద్దని కేంద్రప్రభుత్వం సూచించింది. ఇలా.. నీటి వాటాలపై నాలుగేళ్ల కిందట పడ్డ పీటముడి ఇప్పటికీ విడిపోలేదు. రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారి.. కొత్త ముఖ్యమంత్రులు వచ్చినా.. కృష్ణానదీ జలాల విషయంలో రాజీ కుదరలేదు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కోరిక మేరకు.. కేఆర్ఎంబీ ప్రత్యేకంగా సమావేశమైనా.. పరిష్కారం దిశగా అడుగులు పడలేదు. నీటివాటాలు తేలకుండా కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత జరిగిందని, ఒక్క సంవత్సరం కోసం చేసుకున్న ఒప్పందాన్ని పదేళ్ల తర్వాత కూడా కాంగ్రెస్ కొనసాగించిందని.. దీంతో సమస్య మరింత క్లిష్టమైందని వాదిస్తోంది బీఆర్ఎస్. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారం లేకపోతే కృష్ణానది నీటివాటాలు తేలడం అసాధ్యమని తేలిపోయింది. కానీ.. నీళ్లను పరిమితికి మించి వాడుకుంటోందని, కేంద్రప్రభుత్వాన్ని మేనేజ్ చేస్తూ కేఆర్ఎంబీని తమకు అనువుగా మలుచుకుంటోందని తెలంగాణ వైపు నుంచి తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఏపీ వైఖరి ఎలా ఉండబోతోంది అనేది మెగా సస్పెన్స్. రెండు రాష్ట్రాల మధ్య ఈ చిక్కుముడి వీడాలంటే ఇటు వంటి సమ్మర్ సీజన్లు ఇంకా ఎన్ని పోవాలో మరి..!

# ట్రయాంగిల్ ఫైట్‌లో గెలుపు మాదే..?

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎన్నికలలో గెలుపు ఎవరిది అనే చర్చ ప్రస్తుతం ఈ నాలుగు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. ఎక్కడ చూసినా, ఇద్దరూ అంతకన్నా ఎక్కువ మంది కలిసినా చోటా ఈ టాపిక్ రావడం లేదంటే ఆశ్చర్యమే. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టభద్రుల నమోదు ప్రారంభం నుండి ఇప్పటి వరకు అన్నీ వర్గాల్లో ఈ ఎన్నిక చాలా ముఖ్యమైన అంశంగా నిలిచింది. ఒకవైపు నమోదు చేసుకుంటూ మరోవైపు పార్టీ టికెట్ కోసం ప్రయత్నం చేసుకుంటూ ఒకరు ముందుకు సాగుతుంటే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు చేతులు కట్టుకొని, వచ్చిన తరువాత పార్టీ టికెట్ ప్రయత్నంలో కొంత మంది దృష్టి సారించటం వల్ల సమయానికి ప్రచారం చేయలేక వెనుకబడిపోయారు. ఈ విషయంలో నమోదు ప్రక్రియ, పరిచయ సభలు, ఆత్మీయ సమ్మేళనాలతో పధి అడుగులు ముందున్న ఆల్ఫోర్స్ నరేందర రెడ్డికి ప్రభుత్వంలో ఉన్న పార్టీ టికెట్ ఇవ్వడంతో ఆయన బలం పదింతలయ్యింది. ఆ పార్టీ టికెట్ ఆశించి, బంగపడ్డ మరో అభ్యర్థి కొత్తదారులు వెతుకుతూ, చివరికు బి.ఎస్.పి మద్దతుతో పోటీలో నిలిచాడు. మరోవైపు బి.జె.పి. ఎలాగైనా ఎంఎల్‌సి స్తానాన్ని కైవసం చేసుకోవాలనే ప్రయత్నంలో పోటీలో గట్టిగా నిలిచింధి. బీఆర్ఎస్. పార్తీ మాత్రమే పోటీలో అభ్యర్తులను పెట్టలేదు. ఆ పార్టీ టికెట్ కోసం ప్రయత్నం చేసిన వాళ్ళు పార్టీ టిక్కెట్ రాకపోవడమే వేరే పార్టీ నుంచీ పోటి చేయాల్సిన పరిస్తితి ఏర్పడింది. దీంతో టి.ఆర్.ఎస్. క్యాడర్ ఈ ఎన్నికల్లో ఎవరివైపు ప్రచారం చేయాలో తేల్చుకోలేక అగమ్య గోచారంలో పడ్డారు. కకావికలమైన పార్తీ క్యాడర్ అధిష్టానం నిర్ణయంపై అసంతృప్తికి లోనయ్యారు. ఒకవైపు ఎన్నికల యుద్దం జరుగుతుండగా చేతులు కట్టుకొని ఇంట్లో కూర్చోవాల్సి వచ్చింది. దీంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అన్నీ అనుకూలంగా మారాయి. బలమైనా అభ్యర్తీగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ అభ్యర్థిని ఈవిధంగా ఎదురుకోవాలో తెలియక సోషల్ మీడియాను వేదికగా చేసుకొని వ్యతిరేకత ను కలుగచేసేందుకు చెసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు ఎవరికి వారే క్యాడర్‌లో ఉత్సాహం నింపుతూ ముందుకు సాగడం, వ్యూహాత్మకంగా ప్రత్యర్థులను ఎదుర్కోవడంలో వేసిన పాచిక లాతో పూర్థిగా విజయ సూచిక ఒకవైపు తూగింది. దీనికీ తోడు ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావదంతో పార్టీలో జోష్ పెంచింది. పోలింగ్‌కు ముందు కూడా ఈవిధంగా వ్యవహారించాలనే విషయం లో పార్టీ క్యాదర్ కు సలహాలు ఇది కూడా చివరి వరకు అప్రమతంగా ఉండెల చర్యలు తీసుకున్నారు. రెండు రోజుల్లో విజయం ఎవరిని వరిస్తుందనేది తేలిపోనున్నా.. అభ్యర్తులందరూ మాత్రమే గెలుపు మాదే అని గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు.



# అంతులేని ఆన్ లైన్ మోసాలు

**ఇంటర్‌నెట్ డెస్క్ తెలంగాణ ముచ్చట్లు న్యూస్,**

2024లో ఆన్‌లైన్ మోసాలు భయానకంగా పెరిగాయి. వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ వంటివాటిని స్కామర్లు దుర్వినియోగం చేస్తూ, నకిలీ ఖాతాలు, హానికరమైన లింకులు, ఏఐ ఆధారిత సాంకేతికతలతో ప్రజలను మోసం చేస్తున్నారు. ఫలితంగా భారీ ఆర్థిక నష్టాలు నమోదవుతున్నాయి. 2024 తొలి భాగంలోనే భారత్‌లో రూ. 11,000 కోట్లకు పైగా నష్టం సంభవించినట్టు అంచనా.రోజు కు 6,000 ఫిర్యాదులు 'నేషనల్ సైబర్ క్రైమ్' పోర్టల్‌లో నమోదవుతుండగా, అంతర్జాతీయంగా ఈ న ష్టం రూ. 85.49 లక్షల కోట్లకు చేరుకుంది. ఏఐ ఆధారిత మోసాల పెరుగుదలతో డీప్‌ఫేక్ టెక్నాలజీ, ఆటోమేటెడ్ ఫిషింగ్ పద్ధతులు వాళ్ల దుర్మార్గాలను మరింత ప్రమాదకరంగా మార్చాయి. సోషల్ మీడి యా వేదికలు స్కామర్లకు ప్రధాన కేంద్రాలుగా మా రాయి.పెట్టుబడి మోసాలు, ఉద్యోగ మోసాలు, డిజిటల్ లోన్ యాప్ మోసాలు వంటివి బలహీన వర్గా లను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. గూగుల్ యాడ్స్, ఫేస్బుక్ మార్కెట్ ప్లేస్ వంటి వేదికలు సైబ ర్ నేరగాళ్లకు అవకాశంగా మారాయి. దీనిని ఎదుర్కొనేందుకు భారత ప్రభుత్వం గూగుల్, మెటా వం టి టెక్ దిగ్గజాలతో కలిసి కఠిన చర్యలు చేపడుతున్న ది.'నేషనల్ సైబర్ క్రైమ్' థ్రెట్ అనలిటికల్ యూని ట్ వారు బ్యాంకులు, పోలీసులతో కలిసి ఆర్థిక మోసాలను అరికట్టే ప్రయత్నం చేస్తున్నారు. సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్స్ రిపోర్టింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా 5.75 లక్షలమంది బాధితులకు రూ. 16 బిలియన్ల మేర నష్టపరిహారం అందినట్టు సమాచారం.సైబర్ మోసాల బారినపడకుండా ఉండేం దుకు అనుమానాస్పద లావాదేవీలను ధృవీకరించడం, నకిలీ సందేశాలను క్రాస్‌చెక్ చేయడం, సోష ల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం పంచుకోకూడదనే జా గ్రత్తలు తీసుకోవడం ప్రజలకు అవసరం. మోసానికి గురైతే వెంటనే బ్యాంకులు, పోలీసులకు ఫిర్యాదు చేయాలి. సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రభుత్వ నియంత్రణ, టెక్ సంస్థల చర్యలు, ప్రజల అప్రమత్తత కీలకం అని అందరం గుర్తించాలి.ఇటువంటి మోసాలను వాట్సాప్ నంబర్ ట్రేస్ చేయడం ద్వారా కనిపెట్టవచ్చని పేరు వెల్లడి చేయడానికి ఇష్టపడని ఒక పోలీసు అధికారి వివరించారు. ఆయన గతంలో సీఐడీ సైబర్ క్రైమ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసుగా పని చేశారు.ఇలాంటి కేసుల్లో సంబంధిత సర్వీస్ ప్రొవైడర్‌కు ఒక నోటీసు ఇచ్చి వివరాలను సేకరించవచ్చని చెప్పారు. అయితే, బాధితులు పోగొట్టుకున్న సొమ్ము రూ.50,000 ఉంటే దానిని కనిపెట్టేందుకు పోలీసులకయ్యే ఖర్చు సుమారు రూ.10 లక్షల వరకు ఉంటుందని చెప్పారు.తోడు, నేరాలు చోటు చేసుకుంటున్న స్థాయిలో సిబ్బంది ఉండరు. దాంతో, తక్కువ మొత్తం ఉన్న కేసుల పై దృష్టి సారించి విచారణ చేసేందుకు జాప్యం జరగడం లేదా అలసత్వం చోటు చేసుకోవడమో జరుగుతుంది" అని వివరించారు.ఈ వెబ్ సైట్లు నిర్వహిస్తున్న వారు ప్రధానంగా నేరం చోటు చేసుకున్న ఊర్లోనో, రాష్ట్రంలోనో ఉండరు. పక్క రాష్ట్రాలు, లేదా కొన్నిసార్లు విదేశాల నుంచి కూడా తమ కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉంటారు. వారిని ట్రేస్ చేసిన తర్వాత చివరకు వారు ఎవరో నియమించిన సిబ్బంది అని తేలుతుంది. అసలు నేరస్తులను కనిపెట్టి పట్టుకోవడానికి చాలా సమయం పడుతుంది" అని చెప్పారు.సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యమని సూచించారు. ఆన్‌లైన్‌లో అపరిచితులు డబ్బు అడిగినప్పుడు ట్రాన్స్‌ఫర్ చేయకుండా ఉంటే మోసానికి గురికాకుండా ఉండవచ్చని చెప్పారు.ఇటీవల హైదరాబాద్‌లో "మీ కంపెనీ నుంచి డబ్బును దొంగిలించింది నేనే, నాకు సహకరించిన వారిని విడుదల చేస్తే మీ డబ్బును వాపసు చేస్తా" అంటూ హైదరాబాద్ కు చెందిన ఒక సంస్థకు ఒక సైబర్ నేరస్తుడు మెయిల్ పంపారు. భువనేశ్వర్ కేంద్రంగా ఈ నేరం జరిగినట్లు పోలీసులు తెలిపినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి.ఇలాంటి రక రకాల పర్సనల్, బిజినెస్, విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని, వ్యాపార అవకాశాలు కల్పిస్తామని చెబుతూ జరిగే ఫ్రాడ్‌లు వార్తల్లో కనిపిస్తూనే ఉంది.కోవిడ్ లాక్‌డౌన్ తర్వాత టెక్నాలజీ వాడకం పెరిగింది. నిత్యావసర వస్తువుల నుంచి ఇళ్ల కొనుగోలు వరకూ అన్నీ ఆన్ లైన్ ట్రాన్సాక్షన్‌లు జరుగుతున్నాయి. మొబైల్ యాప్స్ వాడకం పెరిగింది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో అందించిన డేటా ప్రకారం భారతదేశంలో 2020లో 50,035 సైబర్ నేరాలు నమోదయ్యాయి. ఇది 2019 కంటే, 12 శాతం ఎక్కువ.టెక్నాలజీ వాడకంతో పాటు మోసాల సంఖ్య కూడా పెరిగిందని ఆంధ్ర యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ వి. వల్లీ కుమారి చెప్పారు.సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మెసేజీలు లేదా లింక్ పంపించి ఆ లింక్ క్లిక్ చేయమని అడుగుతారు. లింక్ పై క్లిక్ చేసిన తర్వాత రిజిస్టర్ చేయమని అడుగుతుంది. కొన్నిసార్లు లింక్ క్లిక్ చేసిన తర్వాత ఓటీపీ ఎంటర్ చేయమని అడిగి దాని ద్వారా అకౌంట్‌లో డబ్బులను దొంగిలిస్తారని చెప్పారు.మొబైల్ ఎస్ఎంఎస్‌ల ద్వారా అపరిచితుల నుంచి వచ్చే లింక్‌లను క్లిక్ చేయకూడదని ప్రొఫెసర్ వల్లీ కుమారి సూచించారు. సాధారణంగా ప్రముఖుల అకౌంట్లను టార్గెట్ చేసి ఇలాంటి పనులకు పాల్పడుతూ ఉంటారని ఆమె చెప్పారు.ఒకామెకు ఒక సంస్థలో ప్రాజెక్ట్ లీడ్‌గా ఉద్యోగం వచ్చిందని చెబుతూ, అందు కోసం నౌకరీ.కామ్ వెబ్ సైటు ద్వారా రిజిస్టర్ చేసుకుని వివరాలను పొందుపరచాలని కోరారు. అయితే, ఈ వెబ్‌సైటులో లాగ్ ఇన్ అయినప్పుడు హెచ్టీటీపీఎస్ తో ఉండటంతో ఆ వెబ్ సైట్ నమ్మశక్యమైందేనని ఆమె అనుకున్నారు. కానీ, అందులోంచి వేరే లింక్ క్లిక్ చేసినప్పుడు వెళ్లిన వెబ్ సైటు హెచ్టీటీపీఎస్ లేకపోవడంతో, అక్కడ ఆమెను ఓటీపీ అడగడం, ఎంటర్ చేయడంతో అకౌంట్లో డబ్బులన్నీ పోగొట్టుకున్నారు.ఇలాంటి వెబ్ సైట్లు చూసినప్పుడు లో వెబ్‌సైట్ పేరు, యూఆరెల్ బాక్స్‌లో లాక్ సింబల్ తో పాటు హెచ్టీటీపీఎస్ అని ఉంటే ఆ వెబ్‌సైట్ వెరిఫై అయిందని అర్ధం" అని ప్రొఫెసర్ వల్లీ కుమార్ వివరించారు.ఈ మెయిల్ ద్వారా, వాయిస్ కాల్స్ ద్వారా రక రకాల మోసాలు చోటు చేసుకుంటాయి. ఈ తరహాలో తెలిసిన వారి పేరుతో ఉన్నట్లుగానే డబ్బులు కావాలని అభ్యర్థిస్తూ మెయిల్ పంపిస్తారు. అందులో అర్జెంట్ గా డబ్బు అవసరముంది అని చెబుతూ అకౌంట్ కు డబ్బులు బదిలీ చేయమని అడుగుతారు. నేరుగా అడిగేందుకు మొహమాట పడి ఈ-మెయిల్ పంపారేమో అనుకుని చాలా మంది డబ్బు ట్రాన్స్ఫర్ చేస్తూ ఉంటారు. ఇందులో వారి పరిచితుల పేర్లతోనే ఈ మెయిల్ పంపిస్తూ ఉంటారు.ఆ ఈ మెయిల్ ను జాగ్రత్తగా గమనిస్తే ఒక అక్షరం, లేదా ఒక సింబల్ తేడా ఉంటుంది.ఈ-మెయిల్ ద్వారా డబ్బు పంపమని ఎవరు అడిగినా సదరు వ్యక్తులను అడిగి తెలుసుకోవడం ముఖ్యమని వల్లీ కుమారి సూచించారు.వాయిస్ కాల్ ద్వారా పెన్షన్ ప్లాన్, ఇన్సూరెన్సు, లాటరీలు, లేదా రిసార్ట్ లో ఫ్రీస్టే వచ్చిందని చెబుతూ పరిచయం లేని వారు కాల్ చేస్తారు. మీకొక ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీ పంపించండి అని అడుగుతారు. నిజంగానే డబ్బులు వచ్చాయేమో అనుకుని ఆ ఓటీపీ పంపగానే వాళ్ళ అకౌంట్లలో డబ్బును తీసేస్తారు. ఆ వెంటనే మొబైల్ సిమ్ ను కూడా మార్చేస్తారని వల్లీ చెప్పారు.ఏ పరిష్కారమూ ఫూల్ ప్రూఫ్ అని చెప్పలేమని అంటూ, మాల్ వేర్స్ నుంచి తప్పించుకోవడానికి మొబైల్స్, ల్యాప్‌టాప్స్‌లో యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్ ఉండటం మంచిదని వల్లీ కుమారి చెప్పారు.ఆన్‌లైన్ మోసాల నుంచి తప్పించుకోవాలంటే ఓటీపీలు షేర్ చేయకుండా ఉండటం, అపరిచితులు పంపిన క్యూఆర్ కోడ్‌లు స్కాన్ చేయకుండా ఉండటం, యుపీఐ షేర్ చేయకుండా ఉండటం లాంటివి చేయాలని పోలీస్ అధికారి సూచించారు.అత్యాశ కూడా మోసాలకు దారి తీస్తుందని, అకస్మాత్తుగా వచ్చే డబ్బు కోసం ఆశ పడకుండా ఉండటం ముఖ్యమని అన్నారు.

# పాక్‌పై టీమిండియా స్టార్ తండ్రి సీరియస్

**తెలంగాణ ముచ్చట్లు న్యూస్, స్పోర్ట్స్**




టీమిండియా లెజెండరీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తండ్రి యోగ్‌రాజ్ సింగ్ తరచూ వివాదాల్లో నిలుస్తుం టాడు. ఏ విషయం మీదైనా తాను అనుకున్నది చెప్పడం, భయపడ కుండా కామెంట్ చేయడం, నిలదీ యడం ఆయన స్టైల్. తాజాగా అలాం టి వ్యాఖ్యలే చేసి మళ్లీ దుమారం రేపాడు యోగ్‌రాజ్. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌లో జరిగిన ఓ ఘటనపై యువీ తండ్రి సీరియస్ అయ్యాడు. ఇంత చీప్ మెంటాలిటీ ఏంటంటూ పాక్ ప్లేయర్‌పై ఫైర్ అయ్యాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ విషయంలో షాహిన్ అఫ్రిదీ వ్యవహరించిన తీరు సరికాదంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు యోగ్‌రాజ్. పాకిస్థాన్‌తో మ్యాచ్‌తో విరాట్ కోహ్లీ ఫామ్‌ను అందుకున్నాడు. గత కొన్నాళ్లుగా పరుగులు చేయడంలో సతమతమ వుతున్న కింగ్.. కీలకమైన దాయాది తో పోరుతో టచ్‌లోకి వచ్చాడు. ఆ మ్యాచ్‌లో 111 బంతుల్లో 100 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. పాక్ సంధించిన 241 పరుగుల టార్గెట్‌ను అందుకోవడంలో కోహ్లీ కీలకపాత్ర పోషించాడు. అయితే ఓ సమయంలో విరాట్ సెంచరీ మార్క్‌ను అందుకోవడం కష్టమని అంతా అనుకున్నారు. గెలుపు కోసం చేయాల్సిన పరుగులు తక్కువగా ఉండటం, పాక్ బౌలర్లు పదే పదే వైడ్లు వేయడంతో విరాట్ మూడంకెల మార్క్ అందుకోకపోవచ్చని అనుకు న్నారు. కానీ ఎట్టకేలకు అతడు శతకంతో మ్యాచ్‌ను ముగించాడు. తాజాగా ఇదే విషయంపై యోగ్‌రాజ్ రియాక్ట్ అయ్యాడు. కావాలని వైడ్లు వేసిన పేసర్ షాహిన్ అఫ్రిదీపై ఆయన సీరియస్ అయ్యాడు. అతడిది చీప్ మెంటాలిటీ అంటూ ఏకి పారే శాడు.'భారత్‌తో మ్యాచ్‌లో పాకిస్థాన్ ఆటగాళ్లు ప్రవర్తించిన తీరు చెండా లంగా ఉంది. శుబ్‌మన్ గిల్ ఔట్ అయ్యాక అబ్రార్ అహ్మద్ రియాక్ట్ అయిన తీరు అస్సలు బాగోలేదు. అక్కడితో వాళ్లు ఆగలేదు. విరాట్ కోహ్లీ సెంచరీకి చేరువైన సమయంలో అతడ్ని అడ్డుకునేందుకు ప్రయత్నిం చారు. దమ్ముంటే మంచి బంతులు వేసి అతడ్ని ఔట్ చేయాల్సింది. అది చేతగాకపోవడంతో షాహిన్ అఫ్రిదీ పదే పదే వైడ్లు వేశాడు. ఇది నిజంగా చీప్ మెంటాలిటీ. ప్రొఫెషనల్ ప్లేయర్లు ఇలాగేనా వ్యవహరించేది.. గెలుపోటములతో సంబంధం లేకుండా బరిలోకి దిగాక ఏ ఆటగాడైనా సింహంలా ఓ చాంపియన్ మాదిరిగా ఆడాలి' అని యోగ్‌రాజ్ స్పష్టం చేశాడు.

# చేతులెత్తేసిన ఇంగ్లండ్ బ్యాటర్లు.. దక్షిణాఫ్రికా టార్గెట్ 180..




**తెలంగాణ ముచ్చట్లు న్యూస్, స్పోర్ట్స్**

చివరి మ్యాచ్‌లోనైనా గెలిచి గౌరవ ప్రదంగా ఛాంపియన్స్ ట్రోఫీకి వీడ్కో లు పలుకుదామనుకున్న ఇంగ్లండ్‌కు దక్షిణాఫ్రికా బౌలర్లు షాకిచ్చారు. స్వల్ప స్కోరుకే ఇంగ్లండ్‌ను పెవిలి యన్‌కు చేర్చారు. ఛాంపియన్స్ ట్రోఫీ లో భాగంగా దక్షిణాఫ్రికాతో జరుగు తున్న మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు 38.2 ఓవర్లలో 179 పరుగులకే ఆలౌటైంది. గ్రూప్-బికి సంబంధించి జరుగుతున్న చివరి మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్‌ను దక్షిణాఫ్రికా బౌలర్లు బెంబేలెత్తించారు. ఇప్పటికే ఆస్ట్రేలియా, అఫ్గాన్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో ఇంగ్లండ్ ఓటమి పాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ మ్యాచ్ లోనైనా విజయం సాధిం చాలని బరిలోకి దిగిన ఇంగ్లండ్ ఆశ లు ఫలించేలా కనిపించడం లేదు. దక్షిణా ఫ్రికా బౌలర్ మార్కో జాన్సన్ విజృం భించడంతో ఇంగ్లండ్ టాపార్డ ర్ తడబడింది. ఫిల్ సాల్ట్ (8), జేమీ స్మిత్ (0), ఓపెనర్ బెనె డకెట్ (24) లను జాన్సన్ పెవిలియన్‌కు పంపిం చాడు. ఆ తర్వాత జో రూట్ (37), హ్యారీ బ్రూక్ (19)తో కలిసి కాసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకున్నాడు. ఆ తర్వాత రూట్, బ్రూక్ స్వల్ప వ్యవధి లోనే అవుటయ్యారు. జాస్ బట్లర్ (21), జోఫ్రా ఆర్చర్ (25) చెప్పుకో దగ్గ పరుగులు చేశారు. మిగిలిన వారు పెద్దగా రాణించలేదు. దక్షి ణాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సన్, ముల్డర్ మూడేసి వికెట్లు తీశారు. కేశవ్ మహారాజ్ రెండు వికెట్లు పడ గొట్టాడు. ఎంగిడి, రబాడా ఒక్కో వికెట్ పడగొట్టారు.ఇంగ్లండ్ జట్టుకు కెప్టెన్‌గా జోస్ బట్లర్‌కు ఇదే చివరి మ్యాచ్. ఈ మ్యాచ్ తర్వాత కెప్టెన్సీని వదిలేస్తానని రూట్ ఇప్పటికే ప్రక టించాడు. వరుస రెండు మ్యాచ్ ల్లోనూ ఓడి ఇంగ్లండ్ ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించింది. కాగా, ఛాంపి యన్స్ ట్రోఫీలో మూడు సెమీస్ బెర్త్‌లు ఇప్పటికే కన్ఫామ్ అయిపో యాయి. గ్రూప్-ఎ నుంచి భారత్, న్యూజిలాండ్ సెమీస్ చేరుకున్నాయి. గ్రూప్-బి నుంచి ఆస్ట్రేలియా సెమీస్ బెర్త్ కన్ఫామ్ చేసుకుంది. నెట్ రన్‌రేట్ ప్రకారం దక్షిణాఫ్రికా సెమీస్ బెర్త్‌కు చేరువలో ఉంది.

# కోహ్లీ రిటైర్మెంట్‌పై తేల్చేసిన రాహుల్

**తెలంగాణ ముచ్చట్లు న్యూస్, స్పోర్ట్స్**



చాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు అదరగొడుతోంది. వరుస గా బంగ్లాదేశ్, పాకిస్థాన్‌ను చిత్తు చేసిన టీమిండియా.. దర్జాగా సెమీఫైనల్‌లోకి అడు గుపెట్టింది. రేపు న్యూజి లాండ్ తో జరిగే మ్యాచ్‌లో ప్రయోగా లకు సిద్ధమవుతోంది మెన్ ఇన్ బ్లూ. అన్ని విభాగాల్లోనూ జట్టు బలంగా ఉంది. ఏవైనా నెగెటివ్ లు ఉన్నా టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చూసుకుం టాడనే భరోసా అందరిలో ఉంది. దీనికి కారణం పాక్‌పై అతడు సెంచరీతో జోరు మీదుండట మే. ఫామ్‌లేమితో కొన్నాళ్లుగా ఇబ్బందులు పడిన కింగ్.. ఇప్పుడు తిరిగి లయను అందు కున్నాడు. ఈ నేపథ్యంలో స్టైలిష్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత క్రికెట్‌కు విరాట్ అందించిన సేవలను అతడు కొనియా డాడు.'భారత క్రికెట్‌కు కోహ్లీ అపూర్వ సేవలు అందించాడు. టీమిండియా తరఫున అతడు ఆడిన తీరును వర్ణించడానికి మాటలు సరిపోవు. గత మ్యాచ్‌లో అతడు సెంచరీ కొట్టడం చాలా సంతోషంగా అనిపించింది. అతడికి ఉన్న సామర్థ్యానికి బిగ్ మ్యాచెస్‌లో ఇలాంటి బిగ్ నాక్స్ అలవోకగా ఆడతాడు. ఫామ్ గురించి దిగులు చెందడం వృథా. టైమ్ వస్తే అతడ్ని ఎవరూ ఆపలేరు' అని రాహుల్ చెప్పుకొచ్చాడు. విరాట్‌లో ఇం కా ఎంతో ఆట మిగిలే ఉంద ని.. అతడు మరిన్ని సెంచరీలు కొట్టాలని ఆశిస్తున్నానని పేర్కొ న్నాడు కేఎల్. కోహ్లీ రిటైర్మెంట్ రూమర్లపై టీమిండియా మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ కూడా స్పందించాడు. అతడు ఇప్పట్లో రిటైర్ అవ్వడని ఇన్‌డైరెక్ట్‌గా క్లారిటీ ఇచ్చాడు. 'కోహ్లీ పరుగుల దాహంతో ఉన్నాడు. క్రికెట్ అంటే అతడికి ఇంకా ఇష్టం పోలేదు. గేమ్‌ను అతడు ఇంకా ఎంజాయ్ చేస్తున్నాడు.

ఆట మీద అతడికి ఉన్న ప్యాషన్ తగ్గలేదు. అతడు అలవోకగా మరో 3 నుంచి 4 ఏళ్ల పాటు టీమిండియాకు ఆడతాడు' అని బంగర్ చెప్పుకొ చ్చాడు. కోహ్లీ సుదీర్ఘ కాలం ఆడటం ఖాయమని అటు రాహుల్ అనడం.. విరాట్ మరో మూడ్నాలుగు ఏళ్ల పాటు ఆడటం పక్కా అని మాజీ కోచ్ అనడంతో ఇప్పట్లో రిటైర్మెంట్ లేనట్లేనని నెటిజన్స్ చెబుతున్నారు. కోహ్లీ ఇలా ఆడితే ఎన్నాళ్లైనా అతడి ఆటను చూస్తూ ఆస్వాదిస్తామని, సపోర్ట్ చేస్తామని చెబుతున్నారు. కాగా, చాంపియన్స్ ట్రోఫీకి ముందు బంగర్ ట్రైనింగ్‌లో బ్యాటింగ్ సాధన చేశాడు కోహ్లీ. ఫామ్‌ను అందుకునేందుకు నెట్స్‌లో తీవ్రంగా చెమటోడ్చాడు.

# బాలయ్య కోసం బోయపాటి హిమాలయాల్లో బిజీ

తెలంగాణ ముచ్చట్లు న్యూస్ : నందమూరి బాలకృష్ణ బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను కాంబోలో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ సినిమా 'అఖండ 2: తాండవం' వీరిద్దరి కలయికలో వస్తున్న నాల్గవ సినిమా ఇది.14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. అఖండ 2: తాండ వం షూటింగ్ శరవేగంగా జరుగు తోంది. ప్రస్తుతం డైరెక్టర్ బోయపాటి శ్రీను ఈ సినిమా కోసం హిమాల యాల్లో రెక్కీ చేస్తున్నారు. హిమాల యాల్లోని అద్భుతమైన ప్రదేశాలలో కొన్ని ఎక్స్ ట్రార్డినరీ సన్నివేశాలను చిత్రీకరించడానికి ఆయన సిద్ధమ వుతున్నారు. ఈ సన్నివేశాలు మూవీలో మెయిన్ హైలైట్ కానున్నాయని చెబు తున్నారు. హై బడ్జెట్‌తో భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సీక్వెల్‌లో సంయుక్త ఫీమేల్ లీడ్ గా కనిపించనుంది. ఎస్ థమన్ మ్యూజి క్ అందిస్తున్నారు, దసరా కానుకగా ఈ చిత్రం సెప్టెంబర్ 25, 2025న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.



# సోషల్ మీడియా నుంచి కూతురు ఫొటోలు తొలగించిన అలియా





తెలంగాణ ముచ్చట్లు న్యూస్ : బాలీవుడ్ నటి ఆలియా భట్ తన కూతురు రాహా రక్షణ కోసం ఒక అడుగు ముందుకు వేసింది. సోషల్ మీడియాలో ఉన్న తన కూతురు రాహా ఫొటోలన్నింటిని తన ఖాతా నుంచి తొలగించింది. తన కుమార్తె గోప్యతను భంగం కలగకుండా కాపాడాలనే ఉద్దేశ్యంతోనే ఆలియా ఈ పని చేసినట్లు తెలుస్తుంది. మరోవైపు అలియాతో పాటు రణబీర్ కపూర్ కూడా అర్హని పబ్లిక్ దృష్టి నుంచి దూరంగా ఉంచాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇక ఆలియా నిర్ణయాన్ని నెటిజన్లు గౌరవించడంతో పాటు పిల్లలు ప్రైవసీ విషయంలో వారు మద్దతుగా నిలుస్తున్నారు. బాలీవుడ్ నటుడు రణబీర్ కపూర్ - అలియా పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. కొంతకాలంగా డేటింగ్‌లో వీరిద్దరూ పెళ్లి బంధంతో 2022లో ఒక్కటయ్యారు. పెళ్లి చేసుకున్న ఏడాదికే వీరికి రాహా పుట్టింది. అయితే ఎప్పుడు తన చిలిపి పనులతో పాటు తన పిల్లి కండ్లతో ప్రత్యేకంగా నిలిచిన రాహా సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో పాటు తాను చేసే అల్లరి వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.అయితే పిల్లలను సోషల్ మీడియాకు ఎక్స్‌పోజ్ చేయడం వలన జరిగే పరిణామలను ముందే ఉహించిన ఆలియా తన ఖాతా నుంచి రాహా ఫొటోలను తొలగించింది. దీంతో ఆలియా నిర్ణయం పట్ల నెటిజన్లు ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. మరోవైపు సెలబ్రీటీలు తమ పిల్లలను ప్రైవసీ విషయంలో సోషల్ మీడియాకు దూరంగా ఉంచడం కొత్తేమి కాదు. ఇంతకుముందు స్టార్ క్రికెటర్ అయిన విరాట్ కోహ్లీ - అనుష్కా జంట కూడా తమ పిల్లలు వామికా, అకాయ్‌లను మీడియాకు దూరంగా ఉంచింది. ఇప్పటికి కూడా వారి ఫొటోలు ఎక్కడ కనిపించవు. టాలీవుడ్ విషయానికి వస్తే.. రామ్ చరణ్ ఉపాసన దంపతులు కూడా ఇదే రూల్ ఫాలో అవుతున్నారు. తమ కూతురు క్లీంకారా మీడియాకు ఎక్స్‌పోజ్ అవ్వకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు.

# జనరేటర్‌లో షుగర్ ఎందుకు వేశావ్ అన్నా..





తెలంగాణ ముచ్చట్లు న్యూస్ : తన ఇంట్లోని జనరేటర్‌లో మంచు విష్ణు చక్కెర పోశాడని అందుకే కరెంట్ ఆగిపోయిందని మంచు మనోజ్ కొన్ని రోజుల క్రితం ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. తాను, తన భార్య ఇంట్లో లేనప్పుడు తమ అమ్మకు పుట్టినరోజు కేక్ ఇచ్చేందుకు ఇంటికి వచ్చిన విష్ణు బౌన్సర్లతో కలిసి జనరేటర్‌లో చక్కెర కలిపిన డీజిల్ పోశాడని ఆరోపించాడు. ఆ సమ యంలో తమ తల్లి, 9 నెలల కూతు రు, బంధువులు మాత్రమే ఇం ట్లో ఉన్నారని తెలిపాడు. అర్ధరాత్రి జనరేట ర్లు పనిచేయలేదని, విద్యుత్ హెచ్చు తగ్గులు ఏర్పడ్డాయని, ప్రమాదం జరిగే లా కుట్ర చేశారని మనోజ్ ఆరోపిం చాడు. అయితే మనోజ్ చేసిన వ్యాఖ్యలపై తాజాగా ఒక చిట్ చాట్‌లో స్పందించాడు మంచు విష్ణు.మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప ఈ సినిమాలో మంచు విష్ణు కథానా యకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముం దుకు రాబోతుంది ఈ చిత్రం. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఎక్స్‌లో అభిమానులతో ముచ్చటిం చారు విష్ణు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు సమాధాన మిచ్చాడు.ఒక నెటిజన్ కామెంట్ చేస్తూ.. ఇంత మంచిగా రిప్లయ్ ఇస్తున్నావు మంచి మనసు నీది. ఎందుకు ఆరోజు మనోజ్ ఇంట్లో ఉన్న జనరేటర్‌లో చక్కెర పోశావు అని అడుగుతాడు. దీనికి మంచు విష్ణు సమాధానమిస్తూ.. ఫ్యూయల్ లో చక్కెర పోస్తే మైలేజ్ పెరుగుతుందని వాట్సాప్‌లో చదివాను అందుకే పోశానంటూ చెప్పుకోచ్చాడు. దీంతో ఈ కామెంట్ విపరీతంగా వైరల్‌గా మారింది.మరోవైపు ప్రభాస్ స్పిరిట్ సినిమా అడిషన్స్ కోసం అప్లయ్ చేశావు కదా అన్న ఎన్ని రౌండ్లు పాస్ అయ్యావు అంటూ అడుగగా.. విష్ణు బాధతో ఉన్న ఎమోజీని పెట్టాడు. అలాగే ఇంకో నెటిజన్ కన్నప్ప బడ్జెట్ ఎంత అని అడుగగా.. బిగ్ బడ్జెట్. నా గత చిత్ర బడ్జెట్‌కు 10 రెట్లు ఎక్కువ అంటూ సమాధానమిచ్చాడు.

# నా 'ఎక్స్' అకౌంట్ హ్యాక్ అయ్యింది



తెలంగాణ ముచ్చట్లు న్యూస్ : ఇండియన్ స్టార్ ప్లే బ్యాక్ సింగర్ శ్రేయా ఘోషల్ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా హ్యాక్ అయినట్లు తెలిపింది. ఈ సందర్భంగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక పోస్ట్ పెట్టింది. నా ప్రియమైనా స్నేహితులకు అభిమానులకు ఒక విజ్ఞప్తి. నా ట్విట్టర్ / ఎక్స్ ఖాతా ఫిబ్రవరి 13 నుంచి హ్యాక్ అయింది. ఈ విషయంలో ఎక్స్ టీమ్‌ను సంప్రదించేందుకు నా వంతు ప్రయత్నం చేశాను. కానీ కొన్ని కొన్ని ఆటో జనరేటెడ్ స్పందనల తప్ప మరేమీ రాలేదు. ఇప్పటికీ ఖాతా నా ఆధీనంలోకి రాలేదు. దయచేసి నా ఖాతా నుంచి వచ్చే ఏ లింక్‌పై క్లిక్ చేయవద్దు అలాగే ఏ పోస్ట్‌ని నమ్మవద్దు. నా ఖాతా మళ్లీ తిరిగి వస్తే.. నేనే వ్యక్తిగతంగా వీడియో ద్వారా మీకు అప్‌డేట్ చేస్తానంటూ శ్రేయా ఘోషల్ చెప్పుకోచ్చింది.



# ఒకరు క్లాసు.. ఒకరు మాస్.. ఎలాంటి సినిమా వస్తుందో..

తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :

క్లాస్ టచ్ ఉన్న సినిమాలకు కేరాఫ్ కిశోర్ తిరుమల 'నేను శైలజ', 'ఉన్నది ఒకటే జిందగి', 'చిత్రలహరి'.. వంటి సినిమాలతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కొంతకాలంగా ఆయన నుంచి ఏ సినిమా అప్‌డేట్ లేదు. సైలెంట్‌గా ఉన్నారు. అంటే ఆయన ఏదో ప్రయత్నంలో ఉన్నారనే ఆయన స్నేహితులు చెబుతున్నారు. ఇప్పుడు మళ్లీ కిషోర్ పేరు వినిపిస్తోంది. రవితేజకు ఓ కథ చెప్పారని, అది ఆల్మోస్ట్ ఫైనల్ అయిందని టాక్ నడుస్తోంది. అయితే కిశోర్‌ది క్లాస్ జానర్. రవితేజ మహా మాస్. మరి వీరిద్దరి కాంబోలో ఎలాంటి సినిమా వస్తుందన్నది ఆసక్తిని కలిగిస్తోంది.మరోవైపు కిషోర్ తిరుమల 'అనార్కలీ' అనే ఓ కథని రెడీ చేశారు. ఇది రవితేజ కోసమా? లేదంటే ఇది వేరే కథా? అనేది తెలియాల్సి ఉంది. అనార్కలి టైటిల్ బాగుంది. కాకపోతే.. ఆ సౌండింగ్‌ను బట్టి చూస్తే లవ్ స్టోరీలా అనిపిస్తోంది. ఇలాంటి సాఫ్ట్ టైటిల్ రవితేజకు ససేమిరా సూట్ కాదు. కాబట్టి, ఇది పూర్తిగా వేరే సినిమా, వేరే కథ అనుకోవాలి. రవితేజ ఫుల్ బిజీగా ఉన్నాడు. 'మాస్ జాతర' రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఇది కాకుండా మరో రెండు కథలు ఫైనల్ చేశారు. అందులో మ్యాడ్ దర్శకుడు కల్యాణ్ శంకర్ కథ కూడా ఉంది. 'మాస్ జాతర' తరవాత కల్యాణ్ సినిమానే పట్టాలెక్కుతుందని, అది.. 2026 సంక్రాంతికి విడుదల అవుతుందని చెబుతున్నారు.


# త్రినాధరావుకు మరో సినిమా సెట్.. హీరో ఎవరంటే..



తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :

'మేం వయసుకు వచ్చాం' చిత్రంతో దర్శకుడిగా పరిచయమయ్యారు త్రినాధరావు నక్కిన తదుపరి సినిమా చూపిస్తా మావ, నేను లోకల్, హలో గురు ప్రేమ కోసమే, ధమాకా చిత్రాలతో ఆకట్టుకున్నారు. ఇటీవల సందీప్ కిషన్ 'మజాకా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు త్రినాధ రావు నక్కిన. ఆ సినిమా విడుదలైందో లేదో మరో సినిమాకు సన్నద్ధమవుతున్నారు. ఈసారి హై-ఎనర్జీ ఎంటర్టైనర్ కోసం ప్రామిసింగ్ హీరో హవీష్ కోనేరుతో జతకట్టే ప్రయత్నం చేస్తున్నారు. కమర్షియల్ ఎంటర్టైనర్ సినిమాలను డైరక్ట్ చేయడంలో త్రినాధరావుకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో యంగ్ హీరో హవీష్ తో డబుల్ బ్లాక్ బస్టర్ సినిమా చేసేందుకు శ్రీకారం చుట్టాడు నక్కిన త్రినాధరావు.

# నాని 'ది ప్యారడైజ్' గ్లింప్స్ వచ్చేది అప్పుడే.!




తెలంగాణ ముచ్చట్లు న్యూస్ :

స్టార్ కథానాయకుడు నాని ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్' తనకి దసరా లాంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో ఈ సినిమా చేయబోతుం డగా.. భారీ బడ్జెట్‌తో వస్తున్న ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యాన ర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నా డు. ఈ చిత్రానికి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సమాచారం. తాజాగా ఈ మూవీ నుంచి గ్లింప్స్ అప్‌డేట్ ఇచ్చాడు దర్శకుడు శ్రీకాంత్. ఈ మూవీ నుంచి రా స్టేట్‌మెంట్

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in